@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

సోమవారం
12 అక్టోబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

www.mivaartanews.com
TGBIL/25/A0512

సంపుటి : 02
సంచిక :101
పేజీలు : 12 వెల : 5/-

IN MEDIA PUBLICATION PVT LTD

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |



# హైదరాబాద్‌లో నీటి సంక్షోభం




- హైదరాబాద్‌లో పాతాళానికి భూగర్భ జలాలు
- గతేడాది కంటే మరింత లోతుకు నీటిమట్టం
- హైదరాబాద్‌లో భూగర్భ జలాల పరిస్థితి అంతకంతకూ దిగజారుతోంది
- ఈ ఏడాది భూగర్భజల మట్టాలు ఏకంగా 6.85 మీటర్ల మేర ఎక్కువ లోతుకు చేరినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- క్యూర్ పరిధిలోనూ తగ్గిన నీటి మట్టాలు

హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసినా భూగర్భజల మట్టాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, గతేడాదితో పోలిస్తే మరింత లోతుకు పడిపోయాయి. ఈ పరిస్థితి నగరవాసులను కలవరపెడుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బోర్లు నీరు అందించలేని - మిగతా 10లో

# డబుల్ బొనాంజా!

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకం
- పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం
- నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు
- రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి 6 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సాయం
- ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి వస్తే, కుటుంబ పెద్ద మరణించినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రక్షణ




హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకాన్ని త్వరలో ప్రారంభించనుంది. నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. కుటుంబానికి ఆదాయం సమకూర్చే పెద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం అని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా వెల్లడించారు. రాష్ట్రంలో కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3.42 కోట్ల మందికి ప్రతి నెలా 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 72 లక్షల మంది రైతులకు రైతు - మిగతా 10లో



## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

## యాసంగి పంటలు వేయొద్దు..

# నీరు ఇవ్వలేం

- రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి
- ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం
- కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయ ని, దీంతో రానున్న రోజుల్లో సాగునీటితో పాటు తాగునీటి సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం. కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలని - మిగతా 10లో



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



## ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- 'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

# ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా

- ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు
- సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని డిమాండ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్
- అర్హులైన ఓటర్లకు అన్యాయం చేయొద్దు
- తేదీ, సమయం చెప్పండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి



హైదరాబాద్

ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా తేదీ, సమయం చెప్పాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సర్'లో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని సూచించారు. కానీ సర్‌పై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించడం సరికాదని మంత్రి పొన్నం తీవ్రంగా మండిపడ్డారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా - మిగతా 10లో




## ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

## సంపాదకీయం

# వందలేళ్ల వారసత్వం బొగ్గు కోసం బుగ్గి!

ములుగు జిల్లా వెంకటాపూర్ సమీపంలో ప్రతిపాదించిన పీవీ నరసింహారావు ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని ప్రాజెక్టు అక్కడ ఎనిమిది వందల ఏళ్ళ వారసత్వం గల రామప్ప దేవాలయానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అంతేగాక, రామప్ప చెరువుకు దిగువన ఉంది. బొగ్గు గని వల్ల కలిగే ప్రభావాన్ని కేవలం దేవాలయానికి ఏర్పడే పగుళ్లకు మాత్రమే పరిమితం చేయలేం. నీటి ప్రవాహాలు, రామప్ప చెరువు, పురాతన కాలువలు, భూగర్భజలాలు, పర్యావరణం, వ్యవసాయ భూములు, మొత్తం సాంస్కృతిక భూదృశ్యంపై ఈ బొగ్గుగని దీర్ఘకాలిక ప్రభావాన్ని కలిగించే ప్రమాదం ఉంది. ఈ ప్రతిపాదిత గనికి జీవిత కాలం సుమారు 19 సంవత్సరాలు మాత్రమే. పంతొమ్మిదేళ్ళపాటు వెలికితీయగలిగే వనరు కోసం వందల ఏళ్ళ వారసత్వాన్ని ప్రమాదంలో పెట్టడం అవసరమా అన్నది ఆలోచించాలి. అత్యంత కఠినమైన ప్రమాణాలతో ఈ నిర్ణయం తీసుకోవాలి. 13వ శతాబ్దంలో కాకతీయుల కాలంలో పాలంపేటలో నిర్మించిన కాకతీయ రుద్రేశ్వర (రామప్ప) దేవాలయం భారతీయ వాస్తుశిల్పం, శిల్పకళ, ఇంజినీరింగ్ ప్రతిభకు అపూర్వ నిదర్శనం. 2021లో యునెస్కో దీనిని ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. అయితే రామప్ప ప్రాధాన్యం దేవాలయ నిర్మాణంతో మాత్రమే ముగియదు. ఇక్కడి రామప్ప చెరువు, పురాతన నీటిపారుదల కాలువలు, సాగుభూములు, అడవులు, గ్రామాలు కలిసి ఒక విశిష్టమైన కాకతీయ సాంస్కృతిక భూదృశ్యాన్ని నిర్మించాయి. ఇదే ఏడాది జరిగిన 48వ యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో-- రామప్ప చెరువు, పురాతన కాలువలు సహా విస్తృత నీటిపారుదల వ్యవస్థను రక్షణ పరిధిలోకి తీసుకురావడానికి భారత్ చేపడుతున్న చర్యలను కమిటీ స్వాగతించింది. ప్రతిపాదిత సరిహద్దు మార్పునకు సంబంధించిన పత్రాలను 2027 ఫిబ్రవరి 1లోపు సమర్పించాలని ప్రోత్సహించింది. ఒకవైపు యునెస్కో ఈ సూచనలు చేస్తుంటే, మరోవైపు అక్కడే భారీ ఓపెన్‌కాస్ట్ గని ఏర్పాటు చేయడం సరైన నిర్ణయమేనా? ఈ ప్రాజెక్టు పరిమాణం కూడా చిన్నది కాదు. ప్రతిపాదిత గనిలో ఏటా సుమారు 2.50 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, గరిష్ఠంగా 3.75 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. సుమారు 40.43 మిలియన్ టన్నుల వెలికితీయగల బొగ్గు నిల్వలు, సుమారు 300 మీటర్ల గరిష్ఠ తవ్వకం లోతు, సుమారు 1,071 హెక్టార్ల భూమి, అందులో సుమారు 431.85 హెక్టార్ల అటవీ భూమి ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టుపై సీఎస్ఐఆర్--ఎన్ఈఈఆర్ఐ, హైదరాబాద్; ఎన్ఐటీకే సూరత్‌కల్; జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా; ఐఐటీ మద్రాస్; నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ, రూర్కీ; సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్, హైదరాబాద్ తదితర సంస్థలు వివిధ అంశాలను అధ్యయనం చేశాయి. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం నిర్దిష్ట నివారణ చర్యలు, సిఫారసులు అమలు చేస్తే రామప్ప దేవాలయం తదితర నిర్మాణాల స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం ఉండదని కొన్ని సాంకేతిక అధ్యయనాలు పేర్కొన్నాయి. ఐతే వారసత్వ పరిరక్షణను కేవలం దేవాలయ నిర్మాణ స్థిరత్వంతో కొలవలేం. ఒక చారిత్రక కట్టడం భౌతికంగా సురక్షితంగా ఉన్నప్పటికీ, దాని చుట్టూ ఉన్న నీటి వ్యవస్థ, పర్యావరణం, సాంస్కృతిక భూదృశ్యం దెబ్బతింటే వారసత్వం అసలు స్వరూపం దెబ్బతింటుంది. కాబట్టి వీటన్నిటిపైనా గని ప్రభావాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. ఈ సంస్థల పూర్తి నివేదికలు, వాటి సిఫారసులు, గుర్తించిన ప్రమాదాలు, సూచించిన నివారణ చర్యలు, సంబంధిత ప్రభుత్వ శాఖల స్పందనలతో సహా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అదేవిధంగా, సమగ్ర హెరిటేజ్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నిర్వహించాలి. అది కేవలం రామప్ప దేవాలయ నిర్మాణ భద్రతకు పరిమితం కాకుండా రామప్ప చెరువుకు సంబంధించిన అన్ని అంశాలను కలిపి పరిశీలించాలి. ముఖ్యంగా గని చెరువుకు దిగువన ఉన్నందున సమగ్ర జలవిజ్ఞాన అంచనా తప్పనిసరిగా ఉండాలి. తాజా యునెస్కో సిఫారసులను కూడా ఈ పరిశీలనలో భాగం చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు తెలంగాణ ప్రభుత్వం, ఈ ప్రాజెక్టుకు తుది అనుమతి ఇవ్వకూడదు. ఏఎస్ఐ సంబంధిత వారసత్వ పరిరక్షణ సంస్థలు పూర్తి ఆధారాలను పరిశీలించాలి. అనంతరం స్థానిక ప్రజలు, స్వతంత్ర వారసత్వ నిపుణులు, పర్యావరణ నిపుణులు, ఇతర భాగస్వాములతో పారదర్శకమైన ప్రజా సంప్రదింపులు నిర్వహించాలి. ఈ చర్చ కేవలం ఒక గని ప్రాజెక్టు గురించి కాదు. మనం భవిష్యత్ తరాలకు ఎలాంటి వారసత్వాన్ని అందించాలనుకుంటున్నామనే ప్రశ్న ఇది. కాకతీయులు మనకు ఒక అద్భుతమైన దేవాలయాన్ని మాత్రమే గాక, నీటి నిర్వహణ, నీటిపారుదల, వ్యవసాయం, వాస్తుశిల్పం, సామాజిక జీవనం సమన్వయంతో కూడిన ఒక గొప్ప నాగరికతకు నిదర్శనాన్ని అందించారు. బొగ్గును మరెక్కడైనా వెలికితీయవచ్చు. రామప్పను మాత్రం మళ్లీ సృష్టించలేం.

# సరళీకరణేనా?




వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో మరో విడత సంస్కరణల పేరిట జీఎస్టీ కౌన్సిల్ తన 57వ సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. దేశంలో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు ఏ ఆదర్శాలూ ఆశయాలూ చెప్పుకున్నామో వాటికి అనుగుణంగా ఈ సరికొత్త చర్యలు ఉన్నాయంటూ వీటి సమర్థకులు సంతోషిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ఇప్పుడు దేశంలో సర్వత్రా వినిపిస్తున్న మంత్రం కనుక, తీసుకున్న ఈ నిర్ణయాల్లో అత్యధికం వ్యాపారవర్గాలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నదానికి అనుగుణంగా, వారికి అనుకూలమైనవిగా ఉండటం సహజం. జీఎస్టీ అధికారుల చేతిలో ఉన్న అరెస్టు అధికారాలను రద్దుచేయడం వ్యాపారులకు కచ్చితంగా ఉపశమనం కలిగించే చర్య. పన్ను వివాదం దర్యాప్తు దశలో ఉన్నప్పుడు చెల్లింపుదారుకు అరెస్టు భయంలేకుండా ఉంటుంది. నిర్దిష్ట సమాచారం ఉన్నప్పుడు మాత్రమే వాహనాలను ఆపి చెక్‌చేయాలన్న నియమం కూడా రాబోతున్నది కనుక, అనుమానం ఉన్నా లేకున్నా ఎక్కడపడితే అక్కడ సరుకును ఆపి తనిఖీలు చేయడానికి కూడా అధికారులకు ఇక అధికారాలు ఉండవు. సరుకుల స్వాధీనం కూడా వాటి ఆరంభంలోనో, చివరిలోనో జరగాలన్న మరో వెసులుబాటువల్ల వాహనాలు మధ్యదారి అంతా నిర్భయంగా సాగిపోవచ్చు. నేరవిచారణ చేపట్టాలంటే పన్ను ఎగవేత ఐదుకోట్లు దాటాలంటూ ప్రస్తుతం ఉన్న పరిమితిని ఏకంగా ఐదురెట్లు పెంచడం కూడా వ్యాపారులకు ఊరట కలిగించేదే. అత్యధికశాతం క్లెయిమ్స్‌ను సత్వరమే పరిష్కరించి, మూడురోజుల్లోనే రిఫండ్ అందేట్టు చేయడం కూడా వారికి ఉపశమనం కలిగించేదే. రిఫండ్ ప్రక్రియలను వేగవంతం చేయడం వంటివి ప్రధానంగా చిరువ్యాపారులకు పెద్ద ఊరట. చిన్నచిన్న పొరపాట్లు అని పాలకులు, వ్యాపారులు భావిస్తున్నవన్నిటిపైనా ఇకపైన మహా అయితే జరిమానాలు ఉంటాయేమో తప్ప అంతకుమించిన చర్యలేమీ ఉండవు. అత్యధికశాతం కేసుల్లో ఆ జరిమానా పరిమాణం కూడా మూడోవంతుకు తగ్గిపోబోతోంది. వ్యాపార నిర్వహణను మరింత సరళం, సులభం చేసేందుకు ఈ ప్రతిపాదనలు ఉపకరిస్తాయనీ, వ్యాపారవర్గాలు, పన్నుచెల్లింపుదారులపై నమ్మకమే ఈ సంస్కరణలకు ప్రాతిపదిక అనీ ఆర్థికమంత్రి అంటున్నారు. ప్రక్రియల పరంగా 99శాతం సవాళ్ళను పరిష్కరించిన ఈ కొత్తతరం జీఎస్టీ సంస్కరణలు కేంద్రానికీ, రాష్ట్రాలకు కూడా సుస్థిర ఆదాయాన్ని తెచ్చిపెడతాయని ఆమె హామీ ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రాబోతున్న ఈ సంస్కరణల వెనుక, ఏడు రాష్ట్రాల ఎన్నికల ప్రభావం కూడా ఉన్నదని, వాటిలో ప్రధానంగా పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయని కొందరు వక్రభాష్యాలు కూడా చెబుతున్నారు. కఠినమైన పన్ను విధానాలతో ఇబ్బంది పడుతున్న వ్యాపారరంగానికి భారీ ఊరట కలిగించే ఈ చర్యలను ఇప్పటివరకూ జీఎస్టీ కౌన్సిల్ ఎందుకు ఉపేక్షించిందో తెలియదు కానీ, ఇదంతా సరళం చేయడం కాదు, ప్రక్రియలను బలహీనపరచి అధికారుల చేతులు కట్టివేయడమని కొందరి విమర్శ. కౌన్సిల్ ప్రతిపాదించిన కొన్ని చర్యలు వ్యాపారవర్గాల్లో నేరభయం తగ్గించి, మరిన్ని అడ్డుతోవలకు, ఎగవేతలకు అవకాశం ఏర్పరుస్తుందన్న వాదనలూ లేకపోలేదు. అరెస్టు అధికారాన్ని జీఎస్టీ అధికారులకు మొదట ఏ ఉద్దేశాలతో, లక్ష్యాలతో కల్పించారో, ఇప్పుడు అవే ఎందుకు పనికిరాకుండా పోయాయో, వాటిని ఇంతకాలం తరువాత ఏ ప్రాతిపదికన తొలిగించారో తెలియదు. సులభతరం చేయడం పేరిట విధానాలను, నిబంధనలను బలహీనపరచకుండా జాగ్రత్తపడటం ముఖ్యం. గత ఏడాది సెప్టెంబర్ నుంచి అమలులోకి వచ్చిన తక్కువ జీఎస్టీ రేట్ల వల్ల ఎలాంటి ఆదాయ నష్టం జరగలేదని ఆర్థికమంత్రి ఒప్పుకున్నందుకు సంతోషించాలి. అప్పటివరకూ ఉన్న నాలుగుస్లాబులను రెండుగా కుదించడం వల్ల చాలా సరుకుల ధరలు తగ్గి సామాన్యుడికి కాస్తంత ఉపశమనం కలిగింది. ప్రజలే కాదు, వ్యాపారులు సైతం పలు రకాల స్లాబులతో తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వానికి ఏకరువుపెట్టారు. ఆహారపదార్థాలపై వివిధరకాల జీఎస్టీలు ఉండటంతో కష్టమర్లనుంచి తాము ఎదుర్కొంటున్న ఫిర్యాదులను కోయంబత్తూరుకు చెందిన ఒక హోటల్ వ్యాపారి ఆర్థికమంత్రికి వివరిస్తున్న వీడియో ఒకటి బయటకు పొక్కిన విషయం తెలిసిందే. క్రీమ్--బన్, స్వీట్లు--కారాలు మధ్య జీఎస్టీలో ఉన్న తేడాపాడాలను ఆయన ఎంతో చక్కగా వివరించారు. స్లాబుల హేతుబద్ధీకరణతో ఈ రకమైన సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను మాత్రం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు మాత్రం ససేమిరా అంటోంది. సామాన్యుడికి నేరుగా మేలు చేసే ఇటువంటి నిర్ణయాలు మరిన్ని జరిగినప్పుడే దానిని గుడ్ అండ్ సింపుల్ టాక్స్ అని పిలుచుకోవడానికి అతడికి మనసొప్పుతుంది, దాని ఆశయం కూడా నెరవేరుతుంది.

# ఈ బంగారు తల్లులు ఎందరికో స్ఫూర్తి

ఇటీవల జపాన్‌లోని ఐచీ నగోయాలో అట్టహాసంగా ముగిసిన ఆసియా క్రీడల్లో భారత్ అత్యద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. భారత క్రీడాకారులు 21 బంగారు పతకాలు సహా మొత్తం 85 పతకాలు సాధించి 140 కోట్ల మంది భారతీయులు గర్వపడేలా చేశారు. 2022లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో సత్తా చాటినట్లుగానే, ఈసారి జపాన్ ఏషియాడ్‌లోనూ మనవాళ్లు అదరగొట్టారు. గత దశాబ్దకాలంగా భారతదేశంలో క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహం కారణంగా మన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై నిలకడ ప్రదర్శన కనబరుస్తున్నారు. 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకున్న భారత మహిళల హాకీ జట్టు.. 44 ఏళ్ల తర్వాత ఈ ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకుంది. 17 ఏళ్ల కుముద్ మహోద్.. ఆర్చరీ మహిళల విభాగంలో స్వర్ణం గెలుచుకుని.. 1998 నుంచి ఆసియా క్రీడల్లో ఆర్చరీలో కొరియా మహిళల ఆధిపత్యానికి చెక్ పెట్టారు. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ అనే చిన్న గ్రామం నుంచి వచ్చిన చికిత తానిపర్తి.. కాంపౌండ్ ఆర్చరీలో బంగారు పతకాన్ని గెలుచుకోవడం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం. ఆ కుటుంబం పడిన శ్రమకు, చేసిన త్యాగాలకు ఈ విజయం గొప్ప బహుమానం. అద్భుతమైన టాలెంట్ ఉన్న చికిత.. హరియాణాలోని సోనిపత్‌లో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో చేరి, కోచ్ వివేక్ కుమార్ ప్రోత్సాహంతో ఎంతో సాధన చేశారు. దీని ఫలితంగానే ఇవాళ ఆసియాడ్ ఆర్చరీలో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. ఇదే విభాగం నుంచి విజయవాడ అమ్మాయి జ్యోతి సురేఖ స్వర్ణం సాధించి మరెందరికో ఆదర్శంగా నిలిచారు.

ఇక, 400 మీటర్ల హర్డిల్స్ పరుగులో విథియా రామరాజ్ 42 ఏళ్ల నేషనల్ రికార్డును బద్దలు కొట్టారు. 1984 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో పీటీ ఉష రికార్డును అధిగమించారు. ఇలాంటి ఎన్నో కుటుంబాల కృషి ఫలితమే ఇవాళ మెరికల్లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నారు. మనందరం గర్వపడేలా చేస్తున్నారు. భారత్ సాధించిన 21 బంగారు పతకాల్లో సగం పతకాలను మహిళలే సాధించారు. వీరేమీ సకల సౌకర్యాలున్న నేపథ్యం నుంచో, బాగా డబ్బున్న కుటుంబాల నుంచో రాలేదు. వీరిలో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి.. వారి పరిస్థితులు సహకరించకపోయినా.. కష్టనష్టాలకు ఓర్చి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకుని వీరికి క్రీడల్లో శిక్షణ అందించారు. క్రీడాకారుల కృషికి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్), టార్గెట్ ఏషియన్ గేమ్స్ గ్రూప్ (టాగ్++) వంటి పథకాల ద్వారా అండగా నిలిచింది. టాప్స్ పథకంలో భాగంగా వారికి జాతీయ కోచింగ్ క్యాంపుల్లో శిక్షణ, అంతర్జాతీయ స్థాయి ట్రైనింగ్ సెషన్స్‌తో పాటు విదేశాల్లోనూ శిక్షణ అందిస్తోంది. అవసరమైనచోట విదేశీ నిపుణులను, కోచ్‌లను, సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమిస్తోంది. అవసరమైన క్రీడాసామగ్రిని, శిక్షణ



వసతులను సమకూర్చుతోంది. అంతేకాదు, ఖేలో ఇండియా పథకం ద్వారా 2,786 మంది క్రీడాకారులను వెన్నంటి ప్రోత్సహిస్తోంది. ఈ ఆసియా క్రీడల్లో మన మహిళా క్రీడాకారులు.. ఆర్చరీ, హాకీ, క్రికెట్, అథ్లెటిక్స్‌లోనే కాకుండా అనేక క్రీడల్లో తమ సత్తా చాటారు. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్, బాక్సింగ్‌లో పర్వీన్ హుడా, లవ్లీనా బోర్గోహైన్, షూటింగ్‌లో నీరూ ధాండాతో పాటు టీం, మిక్స్‌డ్ ఈవెంట్లలోనూ మహిళా క్రీడాకారులు అద్భుతంగా రాణించారు. దేశ ప్రాధాన్యతాంశాల్లో స్పోర్ట్స్‌కు కూడా కేంద్రం పెద్దపీట వేసింది. తాజా ఆసియాడ్ ఫలితాల నేపథ్యంలో మరింత ఉత్సాహంతో ముందడుగేయనుంది. అంతర్జాతీయ క్రీడల్లో మన ఆటగాళ్లు మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిరంతరం అండగా నిలబడుతూనే ఉంటుంది. అహ్మదాబాద్‌లో 2030లో కామన్‌వెల్త్ గేమ్స్ జరగనున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల నెరవేరే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్‌తో పాటుగా మరో 6 దేశాల బిడ్స్‌ను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం స్పష్టం చేసింది. కాగా, రానున్న ఒలింపిక్ క్రీడల్లో, అంతర్జాతీయ పోటీల్లో సాధ్యమైనన్ని ఎక్కువ ఈవెంట్లలో మన క్రీడాకారులు పాల్గొనాలని 80వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి మోదీ సూచించారు. ఒలింపిక్ క్రీడల్లో దాదాపు 40 స్పోర్ట్స్, దాదాపు 325 ఈవెంట్లు ఉంటే, ఇందులో కనీసం మూడింట రెండొంతుల ఈవెంట్లలో కూడా భారతదేశం పాల్గొనలేకపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొన్నింటిలో కనీసం అర్హత కూడా సాధించలేకపోతున్నామన్నారు. 2036 నాటికి అన్ని క్రీడాంశాలపై దృష్టి సారించాలని యువతకు మోదీ పిలుపునిచ్చారు. దీంతో ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి సామర్థ్యాలకు సానబెట్టి 2036 ఒలింపిక్స్‌లో భారతదేశం వీలైనన్ని ఎక్కువ పతకాలను సాధించే దిశగా.. క్రీడామంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రపంచ క్రీడాపటంలో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే.. అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారికి మెరుగైన శిక్షణ అందించడం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడం అవసరం. ఇందుకోసం అన్ని వ్యవస్థల సమన్వయంతో క్రమబద్ధంగా ముందుకు సాగాలి. క్రీడలు, యువజన వ్యవహారాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ గత 12 ఏళ్లలో దాదాపు 4 రెట్లు పెరిగింది. 2013--14లో రూ.1,219 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.4,480 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. భారత క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యాల్లో భాగంగా 2026--27 నుంచి 2030--31 వరకు 'ఖేలో ఇండియా' పథకాన్ని కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.29,054 కోట్లు కేటాయించింది. అథ్లెట్లు, పారా--అథ్లెట్లకు సహకారం అందిస్తూనే, ఆదివాసీ క్రీడలు, వెనుకబడిన ప్రాంతాల్లోని క్రీడాకారులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేలా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు 2021లో ప్రారంభించిన 'ఖేలో ఇండియా మహిళల (అస్మిత) లీగ్' ద్వారా ఇప్పటివరకు 700 నగరాల్లో, 38 ఈవెంట్లలో 3,500కు పైగా పోటీలు జరిగాయి. ఇందులో 6 లక్షలకు పైగా మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ఇవన్నీ భారత క్రీడాప్రతిభను వెలికితీస్తూ, వారిని దేశానికి ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహించేందుకు మోదీ సర్కారు చేపడుతున్న కార్యక్రమాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఐచీ నగోయా ఆసియాగేమ్స్, స్కాట్లాండ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ విజయాలు, మన మహిళా క్రీడాకారుల అద్భుత ప్రదర్శన.. క్రీడా రంగంలో భారత్ మరిన్ని శిఖరాలను అధిరోహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ విజయాల వెనుక క్రీడాకారుల కఠోర సాధన ఉంది, తల్లిదండ్రుల త్యాగం ఉంది, శిక్షకుల కృషి ఉంది. అందుకు తోడైన ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉంది. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన, పతకాలు సాధించిన మన బంగారు తల్లులు.. తమలాంటి లక్షలాది బాలికలకు 'నేనూ సాధించగలను' అనే నమ్మకాన్ని అందించారు. ఆ నమ్మకానికి అవకాశాలు కల్పించడం, ఆ అవకాశాలను విజయాలుగా మలచడం మనందరి బాధ్యత. ఇవాళ దేశం గర్వించేలా ఆడిన ఈ ఆడబిడ్డల స్ఫూర్తితో.. రేపు మరెందరో బాలికలు, యువతులు ప్రపంచం గర్వించేలా ఎదగాలి. వారి మెడలో పతకం మెరిసిన ప్రతిసారీ.. భారతదేశ కీర్తి కిరీటంలో మరో మణి చేరాలి. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో.. అక్టోబర్ 7న ఢిల్లీలో నిర్వహించిన బహిరంగ సభలో.. ప్రధానమంత్రి మోదీ 'వి విల్ డూ ఇట్' (మనం చేయగలం) అనే స్ఫూర్తిమంత్రాన్ని మనకిచ్చారు. దీని ప్రేరణతో మనమంతా కలిసి క్రీడాశక్తిని మేల్కొలిపి భారతదేశానికి కీర్తిప్రఖ్యాతులు అందిద్దాం.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి

# కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో విధ్వంసం: బీఆర్ఎస్ నాయకులు





– టేకుమట్ల మండలానికి పదేళ్లు -- కెసిఆర్ కు పాలాభిషేకం

**టేకుమట్ల అక్టోబర్ 11 (మన మీ వార్త ) :**

టేకుమట్ల మండలం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌరవ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి గారి ఆదేశాల మేరకు టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్లా రవిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి ఆధ్వర్యంలో రాఘవాపూర్ గ్రామం నుంచి రామకిష్టాపూర్ టీ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో టేకుమట్ల మండలాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా సాగునీరు, తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని అన్నారు. టేకుమట్ల మండల ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరిగిందని, స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. అందుకే మండలం ఏర్పాటుకు కృషి చేసిన కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అదే సమయంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలితాలు కొనసాగుతున్నాయా లేదా అనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు మరచిపోలేరని, ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజల పక్షాన నిలబడటం బీఆర్ఎస్ పార్టీ బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. టేకుమట్ల మండల సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.అదే విధంగా మన టేకుమట్ల మండలంలో ఉన్న సహజ సంపద ఐన చలి వాగు మానేరు వాగుల నుండి విచ్చల విడిగా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను కాపాడుకోవాల్సిన భాద్యత మన అందరికి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, పోతన వేణి ఐలయ్య, ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, కొలిపాక రాజయ్య , బిళ్ళకంటి ఉమేందర్ రావు,నల్లబెల్లి రవీందర్,ఉద్దమారి. మహేష్,దొడ్ల. కోటేశ్వర్,నేరెళ్ల శ్రీనివాస్,మహేందర్ రెడ్డి,పొన్నం చెంద్రయ్య,కొంద్ర ఓదెలు, మహేష్, అనవేన. రమేష్, సర్పంచులు మాట్ల శ్రీనివాస్, చెలకాని కల రవి,మేకల రాజు,పిట్టల వీరస్వామి,రాం ఉమా దేవేందర్,టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి, మండల యూత్ అధ్యక్షులు ఎండి అక్రమ్ , ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు యూత్ నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కాంగ్రెస్ అవగాహన సమావేశం

– పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

**మల్లాపూర్, అక్టోబర్ 11 ( మన మీ వార్త):**

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించారు. ఓటరుగా నమోదు కావడానికి అవసరమైన




అర్హతలు, సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై నాయకులకు అవగాహన కల్పించారు.

అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. నవంబర్ 6వ తేదీని ఓటరు నమోదు ప్రక్రియకు చివరి తేదీగా పేర్కొంటూ, గడువులోగా అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

# వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్, అక్టోబర్ 11 ( మన మీ వార్త):**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, సత్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనమని, తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఆయా కాలనీల మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయా కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా దాండియా ఉత్సవం--2026

– ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ సతీమణి తన్విశ్రీ

– విద్యార్థుల్లో సంస్కృతి, ఐక్యతా భావాలను పెంపొందించేందుకే సాంస్కృతిక వేడుకలు: మాద్రి తన్విశ్రీ

– ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

**పటాన్ చేరు అక్టోబర్ 11 మీ వార్త ప్రతినిధి :**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో ఉన్న క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో దాండియా ఉత్సవం--2026 వేడుకలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ సతీమణి శ్రీమతి మాద్రి తన్విశ్రీ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మాద్రి తన్విశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు వారిలో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు భారతీయ సంస్కృతిని నేర్పించేలా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని దాండియా నృత్యాలతో సందడి చేశారు.






## తులం బంగారం ఇవ్వాల్సిందే

**(మన మీ వార్త న్యూస్) అక్టోబర్ 11, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):**




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పథకంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని, పథకం నిలిపివేస్తారనే పుకార్లు వస్తున్నాయన్నారు. దీనిపై అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పష్టత ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తుందని, కనీసం హామీ ఇచ్చిన సమయంలో ఉన్న ధరకే బంగారం ఇవ్వాలన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు తొందరగా అందజేయాలని సూచించారు. మొత్తం 275 మంది లబ్ధిదారులకు 2.75 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, జగదీష్ కులకర్ణి, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నాయకులు పంచరెడ్డి శ్యామ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**



**వరంగల్, అక్టోబర్ 11:**శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుటుంబ సమేతంగా ఆదివారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆలయ పరిపాలన విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

భద్రకాళి ఆలయంలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు.

## TUWJ H-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి గా దాసారపు ప్రశాంత్ ఎన్నిక

**టేకుమట్ల, అక్టోబర్ 11: (మన మీ వార్త) :**



TUWJ H-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి గా టేకుమట్ల మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దాసారపు ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం రేగొండ మండలంలోని కొడవటంచ లో జిల్లా కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నుకున్నారు. కాగా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ... సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన పై నమ్మకంతో ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గందే సత్యానందం ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి పరామర్శ

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



హనంకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుంకుమేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు తండ్రి గందే సత్యానందం గారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యానందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

రామంతపూర్, అక్టోబర్ 11 ( మన మీ వార్త):



రామంతపూర్ ప్రధాన రహదారిపై కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావు తెలిపారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించేలా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొన్నారు.
దేవి శరన్నవరాత్రి పర్వదినాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. రానున్న రోజుల్లోనూ ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి.

## అయిదు దశాబ్దాల పాటు జర్నలిజం లోనే కొనసాగుతూ...ఎందరికో మార్గదర్శకులైన దాసరి కృష్ణారెడ్డి

మన మీ వార్తా అక్టోబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



జాతీయ జర్నలిస్టుల సంఘం నేత, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శ్రీ దాసరి కృష్ణారెడ్డి గారిని ఆయన సుబేదారి స్వగృహంలో కలుసుకుని సతీమణి డాక్టర్ శోభారాణితో సహా ఘనంగా సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ నిర్వాహకులు - జర్నలిస్టులు - సమాచారశాఖ ఉన్నతాధి కారుల బృందం.

**ఫోటోలో...**

దాసరి కృష్ణారెడ్డి దంపతులతో పాటు సమాచార పౌరసంబంధాల శాఖ అడిషనల్ కమిషనర్ డి ఎస్. జగన్, జాయింట్ డైరెక్టర్ కే.వెంకట రమణ, రిటైర్డ్ జేడి మనోహరాచారి, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, లయన్స్ ఇంటర్నేషనల్ సీనియర్ లయన్ పివి మదన్ మోహన్, టీ. నరేందర్, జి. మనోహర్ రావు, ఆర్. దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన చల్లా..

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



పరకాల పట్టణంలో ఇటీవలే మృతిచెందిన గందే జగత్ లక్ష్మీ కుటుంబాన్ని ఆదివారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి మాజీ ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.
మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ అధ్యక్షులను సన్మానం చేసిన కులస్తులు

- పట్టణ పద్మశాలి సంఘం



పరకాల ప్రతినిధి మన మీ వార్త :

( 2026 -- 2029 )
అధ్యక్షులు :-- వేముల ఆంజనేయుల
ప్రధాన కార్యదర్శి :-- చిలుకమారి మొగిలి
మరియు పాలక మండలి
పట్టణ యువజన సంఘం - పరకాల
( 2026 -- 2029 )
అధ్యక్షులు :-- దాసరి రవి
ప్రధాన కార్యదర్శి :-- దేవులపల్లి సంతోష్ కుమార్ గారలు
మరియు పాలకవర్గం
ఏన్నిక కాబడి నేడు పదవీ ప్రమాణం చేసిన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

# ఉప్పల్ శ్రీ మాంకాళి అమ్మవారి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.. భక్తులకు అన్నప్రసాద వితరణ

ఉప్పల్, అక్టోబర్ 11 ( మన మీ వార్త):

ఉప్పల్‌లోని శ్రీ మాంకాళి అమ్మవారి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.
అర్చకులు గంటం బొట్ల వెంకటరమణ శర్మ (కన్నయ్య పంతులు), నవీన్ శర్మ ల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**- భక్తులకు అన్నప్రసాద వితరణ**

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాంకాళి ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా భక్తులందరూ అమ్మవారిని





దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మా శెట్టి రాఘవేందర్, పొట్లూరి వెంకటేష్, గుండు భాస్కర్ రెడ్డి, గుమ్మిడేల్లి కృష్ణ, తూర్పాటి జంగయ్య, కన్నమైన స్వప్న లతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బీసీ సెల్ అధ్యక్ష పదవి అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాల జోరు.

జవహర్ నగర్ , అక్టోబర్ 11 (వార్త ప్రతినిధి) :

గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్‌నగర్ బీజేఆర్ నగర్ ప్రధాన రహదారిని ఆనుకొని భారీ ఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదు.
నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా?
నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా?
ఈ అంశాలపై అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
ఈ నిర్మాణం వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం



ఉందని కొందరు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భవన నిబంధనల అమలుపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.
ఇప్పటికైనా జవహర్‌నగర్ మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం స్పందించి నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. విచారణ వివరాలను ప్రజలకు వెల్లడించి, ప్రభుత్వ నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తాయని నిరూపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
ప్రధాన రహదారి పక్కనే జరుగుతున్న ఈ నిర్మాణంపై అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక ప్రజల ప్రశ్నలను పట్టించుకోకుండా మౌనం కొనసాగిస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నలమాస కృష్ణగౌడ్.

అక్టోబర్11( మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి) :

ప్రముఖ హైకోర్టు న్యాయవాది,తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి అనేక ప్రజాఉద్యమాలతో దశాబ్దాల ప్రత్యక్ష అనుబంధం ఉన్న నాయకుడు...ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాలతోపాటు,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పరిచయాలు కలిగిన విద్యావంతుడు, సూర్యాపేట జిల్లా మద్దిరాల కు చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన అభ్యుదయవాది డాక్టర్ నలమాస కృష్ణగౌడ్ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్-నల్గొండ-ఖమ్మం నుంచి బరిలోకి దిగే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం...!!
ఇందుకు సంబంధించిన కార్యచరణను అయన ఇప్పటికే మెదలు పెట్టినట్లు సమాచారం.గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు,ప్రభావిత శక్తులు,వ్యక్తులతో చర్చలు కూడా చాపకింద నీరులా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ అయనే కనుక బరిలో ఉంటే తెలంగాణ ఉద్యమకారునిగా, హైకోర్టు న్యాయవాదిగా తెలంగాణ ప్రజలకి అయన సూపరిచితమే సుమారు 25 ఏండ్ల పాటు ప్రజా ఉద్యమంలో కొనసాగటం, బిసి సామజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటం ఆయనకి బలాన్ని చేకూరస్తున్నాయి.ఈ మధ్యకాలంలో పార్టీల నుండి శాశన మండలికి వచ్చిన వారు వాళ్ళ పార్టీ భజన వాళ్ళ నాయకుల భజన చేయటమే సరిపోతుంది. నిరుద్యోగుల గురించి మరియు ఉద్యోగస్థుల సమస్యల గురించి మాట్లాడే బలమైన,సమర్ధమైన నాయకులు శాశనమండలిలో లేని సమయంలో నలమాస కృష్ణ కనుక పోటీలో బరిలో ఉంటే ఉద్యోగస్థులు, నిరుద్యోగులు, న్యాయవాదులు,తెలంగాణ ఉద్యమకారులు,సామజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వాహస్తున్న వివిధ సంఘాల మద్దతు కూడా ఆయనకే తెలియజేసే అవకాశం ఉంది. ఇదే కనుక నిజమైతే ఈ సారి పట్టభద్రుల ఎన్నిక మరింత ఆసక్తికరంగా,బలమైన పోటీ ఉండొచ్చు అని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి ఏదిఏమైనా నలమాస కృష్ణ అంశంపై త్వరలోనే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## వరంగల్ లో శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభం







మన మీ వార్త అక్టోబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోదకాలు, ఔషదులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన అనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాననసభ్యులు గౌ॥ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.
ఈ రోజ భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి ఆరాధించిన పిమ్మట నవరాత్ర యాగంలో మొదటి రోజుకు విహితమైన వరాహ పురాణాంతర్గత నవదుర్గా క్రమాన్ని అనుసరించి అమ్మవారికి ఉదయం శైలపుత్రీ క్రమంలోనూ సాయంకాలం బోధాయనోక్త వైదికాగమ సూత్రాన్ననుసరించి సాయంకాలం యోగనిద్రాదుర్గా క్రమంలో పూజారాధనలు జరిపి ఉదయం అమ్మవారిని ఉదయం వృషభ వాహనం మీద సాయంకాలం మృగవాహనం మీద ఊరేగించారు. వృషభవాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్ని వీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలాత్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసురీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్థసిద్ధి కలుగుతుంది. నవదుర్గలలో మొదటి అవతారమైన శైలపుత్రియొక్క మహిమలు, శక్తులు అనంతములు. మొదటి దినమున యోగులు ఉపాసన ద్వారా మనస్సును మూలాధార చక్రమున స్థిరపరుస్తారు. దీనితోటే వారి యోగ సాధనములు ఆరంభమౌతాయి. యోగనిద్రా దుర్గా ఆరాధన వల్ల మనిషికి అజాణజ్యము తొలగిపోయి కుండలినీ శక్తి జాగృతమౌతుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకుడికి ఈ లోకంలో తిరుగుండదు. నవరాత్ర ఉత్సవములలో ఈ రోజు ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బాసాని విశ్వపకాష్- శోభ దంపతులు, డా॥ బాసాని సాయివీక్షిత్ రాజ్- డా॥ నిహంతి దంపతులు, శ్రీ బాసాని కావ్యత్, విహాష్ రాజ్, హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ దొంతుల కృష్ణారెడ్డి-సుధా దంపతులు, ప్రఫుల్రాజ్ సింగ్, నీలం సింగ్, శ్రీ తోట కిరణ్ కుమార్-కీర్తి దంపతులకు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదపారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్రయాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మీయాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతీ యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారదా దేవీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. మరియు పలువురు న్యాయమూర్తులు కూడా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రతినిత్యం నిర్వహించే అన్నదానం గూర్చి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 1,50,000/- ల వ్యయంతో వంట పాత్రలు ఖరీదు చేసి దేవస్థానమునకు ఈవో గారి సమక్షంలో అందజేయుట జరిగినది.రామల సునీత కార్యనిర్వహణాధికారి

# అమ్మ'ను కొలిచే వేళాయే..
# ఇందూరులో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 11, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):**

భక్తితో దుర్గమ్మను కొలిస్తే ఆ తల్లి కరుణతో మన జీవితాన్నే మారుస్తుందని భక్తుల అచంచల విశ్వాసం. ఇందూరులో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**పెద్దమ్మ ఆలయంలో భక్తుల సందడి..**

నగరంలోని ముబారక్ నగర్ పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే భక్తులు ఆలయంలో బారులుదీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. అలాగే మాలధారణ గావించే భక్తులు వేద పండితలతో కంకణం కట్టించుకున్నారు. కంకణం కట్టుకున్న భక్తులు తొమ్మిదిరోజుల పాటు నిష్టతో ఉపవాసాలు చేస్తూ అమ్మవారిని కొలుస్తారు. నగరంలోని



దేవిమందిర్?లోనూ ఉదయంనుంచే భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. అలాగే గంజ్?లో కన్యకాపరమేశ్వరి ఆలయంలో సుహాసినులు పూజలు నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో 'దేవి ఆగమన్' కు ఏర్పాట్లు**

నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో మండపాలను నెలకొల్పి దుర్గామాతను కొలుస్తారు. ఈ సందర్భంగా



మండపాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. మాజీ మేయర్ స్ట్రీట్ లోని ఇంద్రాణి స్కూల్ వద్ద రోడ్డుపై ఏర్పాటు చేసిన మండపం విశేషంగా ఆకట్టుకుంటోంది. విజయవాడ దుర్గమ్మ ఆలయం రీతిలో సెట్టింగ్ వేసిన నిర్వాహకులు.. భారీగా ఏర్పాట్లు చేశారు. రాత్రివేళ విద్యుత్ కాంతులతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది.

# కల్లుగీత కార్మిక సంఘం శాయంపేట మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా అల్లం శ్రీధర్ గౌడ్ గట్టు రవి
- తెలంగాణ గీతా కార్మిక సమస్యలు పరిష్కరించాలి
- బుర్ర శ్రీనివాస్ గౌడ్
- తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు
- తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం

హనంకొండ జిల్లా పరకాల శాయంపేట మండల అధ్యక్ష కార్యదర్శులుగా అల్లం శ్రీధర్ గౌడ్ ,గట్టు రవి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం శాయంపేట మండల కేంద్రంలో శాయంపేట మండల అన్ని గ్రామాల గీత కార్మిక సొసైటీల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పెరుమాళ్ళ చేరాలు గౌడ్, గౌరవ సలహాదారులుగా ఐలి రాజు గౌడ్,ఉపాధ్యక్షులుగా ఐలి సురేష్ గౌడ్ ,నాతి గోవర్ధన్ గౌడ్, సహాయ కార్యదర్శిలుగా మాచర్ల బాలకిషన్ గౌడ్, వలుగుల సాంబయ్య గౌడ్ ,ఏరుకొండ శంకర్ గౌడ్ ,కార్యవర్గ సభ్యులుగా గట్టు రమేష్ గౌడ్, ముక్కర మొగిలి గౌడ్ , సోషల్ మీడియా కన్వీనర్ గా ఐలి విజేందర్ గౌడ్, ఐలి అక్షిత్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా



ఎన్నికైన నూతన కమిటీ మాట్లాడుతూ శక్తివంతన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లిబుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గీతా కార్మికులు చైతన్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మార్కా రామన్నగౌడ్ , మాజీ మండల అధ్యక్షులు తడక కుమారస్వామి గౌడ్, పెద్దకోడపాక సొసైటీ అధ్యక్షులు తడక శ్రీనివాస్ గౌడ్, గీతా కార్మికులు గట్టు సదానందం గౌడ్ పొల్లాల రాజ సాంబయ్య గౌడ్ తడక సుధాకర్ గౌడ్, గట్టు రమేష్ గౌడ్ గట్టు కుమార్ గౌడ్ ఐలి తిరుపతి గౌడ్ కొల్లాల నారాయణ గౌడ్ వల్లాల రామ్మూర్తి గౌడ్ పొల్లాల సంతోష్ గౌడ్ వల్లాల కృష్ణ గౌడ్ మరియు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ జిల్లా లేబర్ సెల్ బోడుప్పల్ మండల్ కన్వీనర్ గా జెల్ల నర్సింగ్ రావు, కో కన్వీనర్ గా దుర్గ ప్రసాద్ నియామకం





**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 11 (మన మీ వార్త) :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్ చేతులమీదుగా మేడ్చల్ రూరల్ జిల్లా బోడుప్పల్ మండల్ కన్వీనర్గా జెల్ల నర్సింగ్ రావు, కో కన్వీనర్ గా దుర్గ ప్రసాద్ నియమితులయ్యారు.

ఈ సందర్భంగా జెల్ల నర్సింగ్ రావు మాట్లాడుతూ... బోడుప్పల్ లేబర్ సెల్ కన్వీనర్ గా నియమితులైనందుకు సంతోషం ప్రకటిస్తూ, పార్టీ నియమాలను తప్పకుండ పాటిస్తానని, ఇచ్చిన ఈ బాధ్యతను అంకిత భావంతో, పారదర్శకంగా పనిచేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు, తగు కృషి చేస్తానని అలాగే తన సేవలను గుర్తించి నా పదవి కోసం సహాయ పడిన రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియా చేశారు.

# మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు -- పాల్గొన్న తుంగతుర్తి రవి





**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 11 (మన మీ వార్త) :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారికి తొలి రోజు పూజా కార్యక్రమం నిర్వహించిన ఆలయ మాజీ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ఈ పూజ కార్యక్రమం లో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బొద్య నాయక్,బుచ్చియాదవ్, కర్రె బలరాం,జయందర్,బర్ల నాగరాజు,సింగం లక్ష్మణ్,బొల్గురి నాగరాజు,తవిటి ప్రశాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ హెల్త్ క్యాంపు ప్రారంభించిన జనసేన నాయకులు: ముమ్మరెడి ప్రేమ కుమార్



**కూకట్పల్లి అక్టోబర్ 11 మన మీ వార్త :**

కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ వేవేకానంద నగర్ రాయల్ ఓక్స్ స్కూల్ లో జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మరియు స్థానిక ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ ఫుట్, వెరికోవెన్స్, రక్తనాళాలు, సాధారణ ప్రసవం, మోకాళ్ళ సమస్య, మెదడు వ్యాధులు, చిన్నపిల్లల డాక్టర్ మరియు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ..

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు సహాయపడతాయని తెలిపారు, ఇటువంటి ప్రజాసేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వీర మహిళలకు మరియు ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయినింగ్ కమిటీ మెంబర్ ప్రజిత్ గౌడ్, కొల్లా శంకర్, శ్రీనివాస్ గోవిందా,పవన్, వీరబాబు మరియు వీర మహిళలు దుర్గ లక్ష్మి, రత్న వేణి, నాగ వరలక్ష్మి, రాధిక, సింధు, వానిదేవి, శ్రీదేవి, సరోజినీ, నారాయణమ్మ, సుజాత,సత్య, భూలక్ష్మి, సత్యవతి, నాగలక్ష్మి, కుమారి, వీర వేణి, విజయలక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అటవీ కుంటలో నీటి దోపిడీ..
## రోజురోజుకు అడుగంటుతున్న నీరు

- వన్యప్రాణులకు తాగునీటి కష్టాలు!
- రాత్రివేళల్లో తూము విప్పి నీటిని తరలిస్తున్నారని రైతుల ఆవేదన

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (11):**

అటవీ ప్రాంతంలోని కుంటలో నిల్వ ఉన్న నీటిని కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తుండటంతో నీటిమట్టం తగ్గిపోతోందని, దీంతో అటవిలోని వన్యప్రాణులకు తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉందని పోతులబోగుడ గ్రామానికి చెందిన రైతులు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోతులబోగుడ గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్న కుమ్మరి కుంట నుంచి కొందరు వ్యక్తులు రాత్రివేళల్లో తూము విప్పి నీటిని బయటకు తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు.ఈ కారణంగా కుంటలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో నివసించే వన్యప్రాణులు తాగునీటి కోసం ఇలాంటి కుంటలపైనే ఆధారపడతాయని రైతులు పేర్కొన్నారు.వేసవి కాలం సమీపించే కొద్దీ నీటి నిల్వలు తగ్గి కుంటలు ఎండిపోవడంతో జంతువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అటవీ ప్రాంతంలోని నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,స్వార్థ ప్రయోజనాల కోసం నీటిని తరలించడం వల్ల మూగజీవాలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని అన్నారు.సంబంధిత అటవీ శాఖ అధికారులు కుమ్మరి కుంటను పరిశీలించి, నీటిమట్టం తగ్గడానికి గల కారణాలను గుర్తించాలని రైతులు కోరారు. రాత్రివేళల్లో నీటిని తరలిస్తున్న వారిని గుర్తించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కుంటలో నీటి నిల్వలను కాపాడి,అటవీ జీవులకు తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని స్థానిక రైతులు అధికారులను కోరుతున్నారు.

## జాతీయ బీసీ కమిషన్ చైర్ పర్సన్‌ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సాధన సమితి చైర్మన్ డా. వెన్న ఈ శ్వరప్ప



**ఆదిలాబాద్ :** కేంద్ర ప్రభుత్వ నేషనల్ బ్యా క్వర్డ్ క్లాస్ కమిషన్ చైర్ పర్స న్ సాధ్వి నిరంజన్ జ్యోతి ని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సా ధన సమితి చైర్మన్ డా వెన్న ఈశ్వరప్ప ఆదివారంమర్యా ద పూర్వకంగా కలిశారు. హై దరాబాద్ లోని టూరిజం ప్లాజాలో కలసి చైర్ పర్సన్ ని సన్మానించారు. తెలంగా ణ రాష్ట్రంలోని బీసీల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ని సమస్యలను పరిష్కరిం చాలని, తెలంగాణ రాష్ట్రం లోని 28 బీసీ కులాలను కేం ద్ర ఓబీసీ జాబితాలో చేర్చా లని విజ్ఞాపన పత్రం అంద జేశారు. రాజ్యసభ సభ్యు లు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృ ష్ణయ్యతో కలిసి బీసీల హ క్కులను వివరించారు. రా జ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని, చట్ట స భల్లో బీసీలకు 50% రిజర్వే షన్ లు కల్పిం చాలని కోరా రు. బీసీల సమస్యలను కేం ద్రప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లి పరిష్కరింప జేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వి విధ కులసంఘాల రాష్ట్ర నా యకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సరస్ ఫేయిర్‌ని సందర్శించిన ఆదిలాబా ద్ జిల్లా జన వికాస సమాఖ్య ఓబీలు, కార్యనిర్వాహక సభ్యులు



**ఆదిలాబాద్ :** హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ సమీపంలో హెచ్ ఎం డిఏ గ్రౌండ్ పక్కన ఈ నెల 7 నుంచి 18 వరకు సరస్ ఫె యిర్ లో భాగంగా జిల్లా గ్రా మీణ అభివృద్ధి సంస్థ జన వికాస జిల్లా సమాఖ్య ఆది లాబాద్ నుండి జిల్లా సమా ఖ్య ఓబీలు కార్యనిర్వాహక సభ్యులు శనివారం రాత్రి సరస్ ఫెయిర్ బయలుదేరా రు. ఈ సందర్భంగా ఆది వా రం గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తుల ప్రదర్శనను ప్ర త్యక్షంగా తిలకించారు. దాదాపు 12 రాష్ట్రాల నుం చి మహిళా సంఘాలు చే స్తున్న ఉత్పత్తులను ప్రత్య క్షంగా చూశారు. ఈ సంద ర్భంగా పలువురు జిల్లా కా ర్యనిర్వాహక సభ్యులు ఉ త్పత్తులను అక్కడి మహిళ లతో అడిగి తెలుసుకున్నా రు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలం ఖైర త్వాడ, ఉట్నూరు మండల కేంద్రంలోని ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద తయారు చేసిన మోహా లడ్డు దుకాణాలను సందర్శించారు.

## ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రం!

రెండేళ్లుగా నిరుపయోగంగా భవనం.. ప్రజలకు అందని వైద్య సేవలు

గోడలకు పగుళ్లు.. చుట్టూ పిచ్చిమొక్కలు.. మూలనపడ్డ బాడీ ఫ్రీజర్

ప్రజాప్రతినిధులదా.. అధికారులదా నిర్లక్ష్యం?



**కాసిపేట :** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. కాసిపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మించిన ఈ భవనం పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభానికి ముందే భవనం గోడలకు పగుళ్లు ఏర్పడడం, పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం నిర్మాణం, నిర్వహణపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే!**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. గర్భిణులకు వైద్య పరీక్షలు, చిన్నారులకు టీకాలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు చేరువ కావాల్సి ఉంది. అయితే కాసిపేటలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం కాకపోవడంతో స్థానికులు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**మూలనపడ్డ విలువైన పరికరం**

ఉపకేంద్రం కోసం సమకూర్చిన విలువైన బాడీ ఫ్రీజర్ సైతం మూలన పడిపోయింది. భవనం ప్రారంభం కాకపోవడంతో ఈ పరికరం ప్రజలకు ఉపయోగపడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనాన్ని సకాలంలో ప్రారంభించి ఉంటే ప్రజలకు వైద్య సేవలు అందడంతో పాటు పరికరాలు కూడా సద్వినియోగమయ్యేవని అభిప్రాయపడుతున్నారు.

**అధికారులు స్పందించాలి**

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణాలేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించాలని, గోడలకు ఏర్పడిన పగుళ్లపై విచారణ జరిపించాలని కోరుతున్నారు. అవసరమైన మరమ్మతులు చేపట్టి, వైద్య సిబ్బందిని నియమించి ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉపకేంద్రాన్ని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కొడప అనంతరావు, రాయిసెంటర్ మేటి ఆదివాసీ నాయకుడు, సామాజిక కార్యకర్తలు, శిలోజు మురళి, సిరాజ్ ఖాన్, బుగ్గగూడెం ఉపసర్పంచ్ మెంద్రపు రాజయ్య, వార్డు సభ్యుడు నిచ్చకొల్ల శంకర్, టీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి సోదారి సురేష్, కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ హెల్త్ క్యాంపు ప్రారంభించిన జనసేన నాయకులు: ముమ్మరెడి ప్రేమ కుమార్



**కూకట్పల్లి :** కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ వేవేకానంద నగర్ రాయల్ ఓక్స్ స్కూల్ లో జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మరియు స్థానిక ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ ఫుట్, వెరికోవెన్స్, రక్తనాళాలు, సాధారణ ప్రసవం, మోకాళ్ళ సమస్య, మెదడు వ్యాధులు, చిన్నపిల్లల డాక్టర్ మరియు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని .. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు సహాయపడతాయని తెలిపారు, ఇటువంటి ప్రజాసేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వీర మహిళలకు మరియు ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయినింగ్ కమిటీ మెంబర్ ప్రజిత్ గౌడ్, కొల్లా శంకర్, శ్రీనివాస్ గోవిందా,పవన్, వీరబాబు మరియు వీర మహిళలు దుర్గ లక్ష్మి, రత్న వేణి, నాగ వరలక్ష్మి, రాధిక, సింధు, వానిదేవి, శ్రీదేవి, సరోజినీ, నారాయణమ్మ, సుజాత,సత్య, భూలక్ష్మి, సత్యవతి, నాగలక్ష్మి, కుమారి, వీర వేణి, విజయలక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సాలెగూడలో దండారి దీపావళి దర్బార్‌కు సన్నాహాలు

**ఆదివాసీ సంప్రదాయానికి ప్రతీకగా గుస్సాడి నృత్యాలు**

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సాలెగూడలో ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎత్మసూర్ దండారి దీపావళి దర్బార్ వేడుకలకు కళాకారులు సన్నాహాలు చేస్తున్నారు. డప్పుల మోతలు, గుస్సాడి నృత్యాలతో పండుగను వైభవంగా నిర్వహించేందుకు చిన్నాపెద్దా తేడా లేకుండా గ్రామస్థులు సమాయత్తమవుతున్నారు. ఆదివాసీ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే దండారి పండుగ ముఖ్య ఉద్దేశమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. చదువుతో పాటు తమ పూర్వీకుల నుంచి వస్తున్న కళలను కాపాడుకోవడం, ఒకరినొకరు గౌరవించుకోవడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. సూర్యవంశీ రాజ్‌గోండ్ సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే ఈ ఉత్సవాలు గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని వారు తెలిపారు. దండారి సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం పండుగకు ముందుగా అందించే ఆర్థిక సాయాన్ని అర్హులైన దండారి బృందాలకు సకాలంలో అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ఐటీడీఏ ఉట్నూరు ద్వారా అర్హులైన దండారి బృందాల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సాలెగూడలో దండారి దీపావళి దర్బార్‌కు సన్నాహాలు

- ఆదివాసీ సంప్రదాయానికి ప్రతీకగా గుస్సాడి నృత్యాలు

**కాసిపేట, అక్టోబర్ 11 (మన మీ వార్త మండల ప్రతినిధి) :**





మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సాలెగూడలో ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎత్మసూర్ దండారి దీపావళి దర్బార్ వేడుకలకు కళాకారులు సన్నాహాలు చేస్తున్నారు. డప్పుల మోతలు, గుస్సాడి నృత్యాలతో పండుగను వైభవంగా నిర్వహించేందుకు చిన్నాపెద్దా తేడా లేకుండా గ్రామస్థులు సమాయత్తమవుతున్నారు.

ఆదివాసీ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే దండారి పండుగ ముఖ్య ఉద్దేశమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. చదువుతో పాటు తమ పూర్వీకుల నుంచి వస్తున్న కళలను కాపాడుకోవడం, ఒకరినొకరు గౌరవించుకోవడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. సూర్యవంశీ రాజ్‌గోండ్ సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే ఈ ఉత్సవాలు గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని వారు తెలిపారు.

**దండారి బృందాలకు ఆర్థిక సాయం అందించాలి**

దండారి సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం పండుగకు ముందుగా అందించే ఆర్థిక సాయాన్ని అర్హులైన దండారి బృందాలకు సకాలంలో అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ఐటీడీఏ ఉట్నూరు ద్వారా అర్హులైన దండారి బృందాల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులు కళాకారులకు పండుగ ఏర్పాట్లలో ఉపయోగపడటంతో పాటు సంప్రదాయ కళల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై గ్రామస్థులు ఆసక్తి చూపుతున్నారు. మన సంస్కృతి మన గర్వమని, మన సంప్రదాయమే మన వారసత్వమని పేర్కొంటూ దండారి దీపావళి దర్బార్‌ను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

ఈ సందర్భంగా గ్రామ పటేల్ సిడం హన్మంతు, గ్రామ ప్రధాన కార్యదర్శి పెందూర్ ప్రభాకర్, ఆడే భోజ్జీరావు, కుడ్మెత భోజ్జీరావు, ఆత్రం భీంరావు, నైతం దశ్వంత్, సిడం జనంతరావు, కుడ్మెత జైతు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రం!

- రెండేళ్లుగా నిరుపయోగంగా భవనం.. ప్రజలకు అందని వైద్య సేవలు
- గోడలకు పగుళ్లు.. చుట్టూ పిచ్చిమొక్కలు.. మూలనపడ్డ బాడీ ఫ్రీజర్
- ప్రజాప్రతినిధులదా.. అధికారులదా నిర్లక్ష్యం?

**కాసిపేట, అక్టోబరు 11 (మన మీ వార్త మండల ప్రతినిధి) :**



గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. కాసిపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మించిన ఈ భవనం పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభానికి ముందే భవనం గోడలకు పగుళ్లు ఏర్పడడం, పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం నిర్మాణం, నిర్వహణపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే!**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. గర్భిణులకు వైద్య పరీక్షలు, చిన్నారులకు టీకాలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు చేరువ కావాల్సి ఉంది. అయితే కాసిపేటలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం కాకపోవడంతో స్థానికులు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**మూలనపడ్డ విలువైన పరికరం**

ఉపకేంద్రం కోసం సమకూర్చిన విలువైన బాడీ ఫ్రీజర్ సైతం మూలన పడిపోయింది. భవనం ప్రారంభం కాకపోవడంతో ఈ పరికరం ప్రజలకు ఉపయోగపడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనాన్ని సకాలంలో ప్రారంభించి ఉంటే ప్రజలకు వైద్య సేవలు అందడంతో పాటు పరికరాలు కూడా సద్వినియోగమయ్యేవని అభిప్రాయపడుతున్నారు.

**అధికారులు స్పందించాలి**

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణాలేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించాలని, గోడలకు ఏర్పడిన పగుళ్లపై విచారణ జరిపించాలని కోరుతున్నారు. అవసరమైన మరమ్మతులు చేపట్టి, వైద్య సిబ్బందిని నియమించి ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ ఉపకేంద్రాన్ని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కొడప అనంతరావు, రాయిసెంటర్ మేటి ఆదివాసీ నాయకుడు, సామాజిక కార్యకర్తలు, శిలోజు మురళి, సిరాజ్ ఖాన్, బుగ్గగూడెం ఉపసర్పంచ్ మెంద్రపు రాజయ్య, వార్డు సభ్యుడు నిచ్చకొల్ల శంకర్, టీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి సోదారి సురేష్, కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో దసరా ధమాకా..
# సీబీఎస్‌లో పాయల్ రాజ్‌పుత్ సందడి!





- చందన బ్రదర్స్‌లో పండుగ ఆఫర్ల జాతర... దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభం
- నూతన వస్త్రాలు... ఆకర్షణీయమైన ఆఫర్లు.. వనపర్తి సీబీఎస్‌లో పండుగ సందడి
- 40 ఏళ్ల వస్త్ర వ్యాపార అనుబంధం...వనపర్తి ప్రజల కోసం సీబీఎస్ దసరా ధమాకా
- వనపర్తిలో పాయల్ రాజ్‌పుత్ సందడి...మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సినీనటి
- వనపర్తి సిబిఎస్ షాపింగ్ మాల్‌లో దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభం
- సినీనటి పాయల్ రాజ్‌పుత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం.. ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన గిఫ్టులు!

**వనపర్తి జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 10 మీ వార్త :**

వనపర్తి పట్టణంలోని శ్రీ రంగ థియేటర్ ఎదురుగా ఉన్న సీబీఎస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్)లో దసరా డబుల్ ధమాకా సేల్ ఘనంగా ప్రారంభమైంది. సినీనటి పాయల్ రాజ్‌పుత్ ముఖ్య అతిథిగా పాల్గొని సేల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్‌లో కస్టమర్ల సందడి నెలకొంది.

**బతుకమ్మ పండుగ అంటే ఎంతో ఇష్టం: పాయల్ రాజ్‌పుత్...**

ప్రారంభోత్సవంలో సినీనటి పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ.. వనపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సీబీఎస్ దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, షూటింగ్ కాస్ట్యూమ్స్ కోసం తాను సీబీఎస్‌లో షాపింగ్ చేస్తానని చెప్పారు. ఇక్కడ లభించే డిజైన్లు, విభిన్న వస్త్ర శ్రేణులు తనకు ప్రత్యేకంగా నచ్చుతాయని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన బతుకమ్మ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని పాయల్ రాజ్‌పుత్ తెలిపారు. ఈ సందర్భంగా అందరితో కలిసి బతుకమ్మ ఆడుతూ





సందడి చేశారు.

**40 ఏళ్ల అనుబంధంతో ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు: జానా సురేష్...**

సీబీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా తమ సంస్థ వినియోగదారుల ఆదరణతో తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తోందని తెలిపారు. తాము ప్రారంభించిన ప్రతి షోరూంకు స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.

వనపర్తి ప్రజల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల వస్త్రాలను ఎంపిక చేసి షోరూంను తీర్చిదిద్దినట్లు చెప్పారు. దసరా, దీపావళి పండుగలతో పాటు షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తగ్గింపులు, ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు వెల్లడించారు.అన్ని ఆదాయ వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్ దుస్తులను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**కస్టమర్లతో కళకళలాడిన షోరూం...**

ప్రారంభోత్సవం సందర్భంగా షోరూంలో పెద్ద



సంఖ్యలో కస్టమర్లు సందడి చేశారు. ముఖ్యంగా మహిళలు చీరలు, ఇతర వస్త్రాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. ప్రత్యేక ఆఫర్లతో షాపింగ్ మాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.సీబీఎస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా డబుల్ ధమాకా సేల్లో భాగంగా వినియోగదారులకు ఆకర్షణీయమైన ధరల్లో వస్త్రాలు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు...

# దీక్ష చేసే వారికి రక్షణ ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ

-అమ్మ'ను కొలిచే వేళాయే.. శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

మన మీ వార్త అక్టోబర్ 11,(మనోహరాబాద్,ప్రతినిధి):

మండల పరిధిలో కొంగుబంగారంగా భక్తులకు దీవెనలు ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ. ఈ ఆలయంలో అయ్యప్ప మాల వేసిన భక్తులకు అలాగే దుర్గామాత మాల వేసే వారికి నీడలా ఉంటు జాతీయ రహదారిపై వెళ్లే వారు మొక్కులు మొక్కే భక్తులకు శుక్రవారం, ఆదివారం, భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ రద్దీగా ఆలయం ఉంటుంది. దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నాడు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో సుమారు 150 మంది దుర్గామాత మాల వేసుకుని దేవి శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి వేణుగోపాల్ శర్మ తెలిపారు. ప్రతినిత్యం అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు.

కొలిస్తే ఆ తల్లి కరుణతో మన జీవితాన్నే మారుస్తుందని భక్తుల నమ్మకం అచంచల విశ్వాసం. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**-బంగారమ్మ ఆలయంలో భక్తుల సందడి..**

ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.ఉదయం నుంచే భక్తులు ఆలయంలో బారులు దీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తారు. అలాగే మాలధారణ గావించే భక్తులు వేద పండితలతో కంకణం కట్టించుకున్నారు. కంకణం కట్టుకున్న భక్తులు తొమ్మిదిరోజుల పాటు నిష్టతో ఉపవాసాలు చేస్తూ అమ్మవారిని కొలుస్తారు. ఉదయం నుంచే భక్తులు







అమ్మవారికి పూజలు చేశారు.

**భక్తిశ్రద్ధలతో రాత్రి వేళల్లో పాటలతోభజన చేస్తారు.**

దేవాలయానికిరాత్రివేళ విద్యుత్ కాంతులతో జాతీయ రహదారిపై వెళ్లే వారికి చూడచక్కగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను కలిగించే విద్యుత్ అలంకరణ భక్తులకు ఆకర్షణగా ఉంది చేశారు.

# వనపర్తిలో సినీ తార సందడి!







- భాగ్యశ్రీ బోర్సే రాకతో అభిమానుల కోలాహలం... కొత్తకోట రోడ్డులో జనసందోహం

- గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్ ప్రారంభం...దసరా పండుగ వేళ వనపర్తిలో సందడి

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 మీ వార్త :

**వనపర్తి జిల్లా న్యూస్ :** సినీ తారల రాకతో వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం సందడి నెలకొంది. కొత్తకోట రోడ్డులో ఏర్పాటు చేసిన గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్‌ను సినీనటి భాగ్యశ్రీ బోర్సే ప్రారంభించారు. అదే విధంగా పట్టణంలోని సీబీఎస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్)లో నిర్వహిస్తున్న దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభోత్సవం సందర్భంగా కూడా సందడి నెలకొంది. సినీనటి రాకతో ఆమెను చూసేందుకు అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తకోట రోడ్డు జనసందోహంతో కిక్కిరిసింది.

**ఘనంగా గరుడ వస్త్ర సిల్క్స్ ప్రారంభోత్సవం...**

కొత్తకోట రోడ్డులో ఏర్పాటు చేసిన గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కె. దామోదర్ రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మిడిదొడ్డి మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.నూతన షోరూమ్‌లో సంప్రదాయ చేనేత వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్‌కు అనుగుణమైన వివిధ రకాల దుస్తులను అందుబాటులో ఉంచారు. పండుగలు, శుభకార్యాలు, వివాహ వేడుకలకు అనువైన వస్త్ర శ్రేణులను అందుబాటులోకి తీసుకురావడంతో వినియోగదారుల్లో ఆసక్తి నెలకొంది.



**బతుకమ్మ పండుగ అంటే ఎంతో ఇష్టం: భాగ్యశ్రీ బోర్సే...**

షోరూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీనటి భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ.. వనపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. పండుగల సమయంలో సంప్రదాయ వస్త్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, భారతీయ సంప్రదాయ దుస్తులు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు.ఆమె రాకతో అభిమానులు ఉత్సాహంగా కనిపించారు. సినీ తారను దగ్గరగా చూసేందుకు యువత, మహిళలు ఆసక్తి ంచూపించారు. దీంతో షోరూమ్ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

**సీబీఎస్‌లో దసరా డబుల్ ధమాకా సేల్...**

మరోవైపు, వనపర్తిలోని సీబీఎస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్)లో దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభోత్సవం కూడా వినియోగదారులను ఆకట్టుకుంది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వస్త్రాలపై ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన తగ్గింపులతో షాపింగ్ మాల్‌ను తీర్చిదిద్దారు. పండుగ కొనుగోళ్ల కోసం వచ్చిన వినియోగదారులతో షాపింగ్ మాల్ సందడిగా మారింది.దసరా, దీపావళి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో కొత్త వస్త్రాల కొనుగోళ్లకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో నూతన షోరూమ్ ప్రారంభోత్సవాలు, ప్రత్యేక సేల్ కార్యక్రమాలు పట్టణంలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

**సినీ తారల రాకతో పండుగ కళ...**

ఒకవైపు గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం, మరోవైపు సీబీఎస్ షాపింగ్ మాల్‌లో దసరా డబుల్ ధమాకా సేల్‌తో వనపర్తి పట్టణంలో ఆదివారం సందడి నెలకొంది. సినీనటి భాగ్యశ్రీ బోర్సేను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రధాన రహదారుల వద్ద సందడి కనిపించింది. పండుగల వేళ కొత్త షాపింగ్ మాల్స్, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులోకి రావడంతో స్థానిక వ్యాపార వర్గాల్లోనూ ఉత్సాహం నెలకొంది...

# పత్తి పంటలో గంజాయి సాగు
# 50 గంజాయి మొక్కలు స్వాధీనం

తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులో ఘటన.. గంజాయి మొక్కల విలువ సుమారు రూ.5 లక్షలు

నిందితుడిపై తలమడుగు పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు, అరెస్టు, రిమాండ్

తలమడుగు ఎస్ఐడి రాధిక



**ఆదిలాబాద్ :** తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులోని వ్యవసా య భూమిలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్య క్తిని తలమడుగు పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వ్యవసాయ భూమిలోసాగు చేస్తున్న 50 గంజాయి మొ క్కలను స్వాధీనం చేసుకు న్నారు. వాటి విలువ సుమా రు రూ.5 లక్షలు ఉంటుంద ని అంచనా వేస్తున్నారు. వి శ్వసనీయ సమాచారం మేర కు తలమడుగు ఎస్ఐ డి. రాధిక పోలీసు సిబ్బందితో కలిసి అర్లి గ్రామ శివారు లో ని అనుమానిత వ్యవసాయ భూమిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పత్తి పంట మధ్య లో అక్కడక్కడ గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు. చింతలపల్లి రాజారెడ్డి (65), ం/శీ చింత లపల్లి వెంకటరెడ్డి, అర్లి గ్రా మం, తలమడుగు మం డలం అనే నిందితుడు తన కు చెందిన సర్వే నంబర్ 62/ఎ/1లోని 2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమిలో పత్తి పంటతో పా టు ఎవరికీ అనుమానం రా కుండా గంజాయి మొక్కలు సాగు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించా డు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించా లనే ఉద్దేశంతో సుమారు 50 గంజాయి మొక్కలను పెంచినట్లు తెలిపాడు. పోలీ సులు పంచుల సమక్షంలో 50 గంజాయి మొక్కలను లెక్కించి, వాటికి నంబర్లు వేసి స్వాధీనం చేసుకున్నా రు. ఈ ఘటనపై నిందితుడి పై కేసు నమోదు చేసి, నిం దితుని అరెస్టు చేసి రిమాం డ్ కు తరలించినట్లు తెలిపా రు. ప్రభుత్వ నిషేధిత గం జాయి సాగు, విక్రయం, ర వాణాకు పాల్పడితే చట్ట ప్ర కారం కఠిన చర్యలు తీసు కుంటామని తలమడుగు ఎస్ఐ డి. రాధిక తెలిపారు. అక్రమ గంజాయి సాగు, వి క్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే 84126 59973 నంబర్ కు వాట్సఅ ప్ ద్వారా తెలియజేయాలని ఈ నెంబర్ జిల్లా ఎస్పీ చే నిర్వహించబడుతుందని, సమాచారం అందించిన వా రి వివరాలు గోప్యంగా ఉం టాయని తెలిపారు. గంజా యి పండించిన వారికి ప్ర భుత్వ పథకాలు వర్తించ కుండా సిఫార్సు చేయడం జరుగుతుందని గంజాయికి దూరంగా ఉంటూ గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి, యువత ఉజ్వల భవిష్య త్తుకు ప్రతి ఒక్కరు సహక రించాలని తెలిపారు.

## దీక్ష చేసే వారికి రక్షణ ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ

-అమ్మ'ను కొలిచే వేళాయే.. శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

**మనోహరాబాద్ :** మండల పరిధిలో కొంగుబంగారంగా భక్తులకు దీవెనలు ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ. ఈ ఆలయంలో అయ్యప్ప మాల వేసిన భక్తులకు అలాగే దుర్గామాత మాల వేసే వారికి నీడలా ఉంటు జాతీయ రహదారిపై వెళ్లే వారు మొక్కులు మొక్కే భక్తులకు శుక్రవారం, ఆదివారం, భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ రద్దీగా ఆలయం ఉంటుంది. దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నాడు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో సుమారు 150 మంది దుర్గామాత మాల వేసుకుని దేవి శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి వేణుగోపాల్ శర్మ తెలిపారు. ప్రతినిత్యం అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు. కొలిస్తే ఆ తల్లి కరుణతో మన జీవితాన్నే మారుస్తుందని భక్తుల నమ్మకం అచంచల విశ్వాసం. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.ఉదయం నుంచే భక్తులు ఆలయంలో బారులు దీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తారు. అలాగే మాలధారణ గావించే భక్తులు వేద పండితలతో కంకణం కట్టించుకున్నారు.

## ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థ



**ఆదిలాబాద్ :** క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తా యని, రెండేళ్లలో పెట్టుబడు లు రెట్టింపు అవుతాయని నమ్మించి ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థకు చెందిన ఇద్దరు నిందితుల ను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ ము ఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వందలాది మందిని మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసి నట్లు అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయు ల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. తలమడుగు మండలం రు య్యాడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు జువ్వక న ర్సింలును ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు సంప్రదిం చి, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, పెట్టు బడి రెట్టింపు అవుతుందని, శ4ం4 రాబడులు కూడా పొందవచ్చని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి మాటలు నమ్మిన న ర్సింలు 2023లో ఐటిసి 58 708 ఐడీ ద్వారా రూ.7,50, 000 పెట్టుబడిగా పెట్టారు. అయితే పలుమార్లు డబ్బు లు తిరిగి ఇవ్వాలని కోరినా నిందితులు చెల్లించకపోవ డంతో బాధితుడు పోలీసు లను ఆశ్రయించాడు. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీ స్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 17/2026, సెక్షన్లు 420, 40 9 ఐపీసీ, ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) చట్టంలోని సెక్ష న్లు 3, 4 ప్రకారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిందితులు ష్ట్రఱష్ట్రశ్రీబఎ.శీతీస్త్ర పేరుతో వెబ్‌సైట్‌ను రూ పొం దించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీ పే రుతో పెట్టుబడుల పథకాన్ని నిర్వహించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రూ. 1,000 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ ప్యాకేజీలను ప్రవేశపెట్టి, పెట్టుబడి పెట్టిన మొత్తం రెండేళ్లలో రెట్టింపు అవుతుందని ప్రజలను న మ్మించారు.ఈ పథకంలో నా న్ వర్కింగ్ ప్లాన్, వర్కింగ్ ప్లాన్ పేరుతో రెండు విధానా లను ప్రవేశపెట్టారు. నాన్ వ ర్కింగ్ ప్లాన్‌లో రెండేళ్లకు పె ట్టుబడి రెట్టింపు అవుతుం దని, వర్కింగ్ ప్లాన్‌లో కొత్త సభ్యులను చేర్పితే వారి పె ట్టుబడులపై 25 శాతం వర కు కమీషన్ లభిస్తుందని ఆ శ చూపినట్లు గుర్తించారు.

ఎక్కువ లాభాలు వస్తాయ నే ఆశతో మరింత మందిని సభ్యులుగా చేర్చుకునేలా ప్రోత్సహించి, వారి నుంచి డబ్బులు వసూలు చేసిన ట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల్లో నమ్మకం కలిగించేం దుకు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీలలో సమా వేశాలు నిర్వహించడంతో పాటు జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వా రా పథకం గురించి వివ రిం చారు. డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేస్తూ తమ సంస్థపై నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశారు.పెట్టుబడులు పెట్టాలనుకునే వారితో వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయిం చి, ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లు లేదా గూగుల్ పే వంటి డిజి టల్ చెల్లింపు మార్గాల ద్వా రా డబ్బులు పంపించాలని సూచించారు. డబ్బులు చె ల్లించిన వారికి వారి ఐడీల లో ఐటీసీ క్రిప్టో కరెన్సీ జమ చేసినట్లు చూపించేవారు.

కొత్త క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లపై విచారణ:

ప్రస్తుతం యుఎస్-డిఎక్స్, డెక్సా పేర్లతో ఉన్న క్రిప్టో కరె న్సీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూ డా పెట్టుబడిదారులను ఆక ర్షిస్తున్నారనే సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నా రు. ఈ ప్లాట్‌ఫామ్‌ల కార్య కలాపాలు, ఆర్థిక లావాదేవీ లు, నిందితులతో ఉన్న సం బంధాలపై దర్యాప్తు కొన సాగుతోంది.

**ఆదిలాబాద్‌లో ఐదుగురికి రూ.21 లక్షల నష్టం**

2023లో నిందితులు తమ ఏజెంట్ల ద్వారా ఆదిలాబాద్ కు వచ్చి ద్వారక హోటల్‌లో సమావేశాలు నిర్వహించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీలో పెట్టు బడులు పెడితే అధిక లా భాలు వస్తాయని ప్రజలను నమ్మించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ కేసులో ఫి ర్యాదుల ప్రకారం బాధితు లు పెట్టుబడిగా చెల్లించిన వివరాలు ఇలా ఉన్నాయి. జువ్వక నర్సింలు -- రూ.7. 50 లక్షలు, చిక్కి గంగాధర్ రూ.7.50 లక్షలు అడ్డీ కాం తారెడ్డి -- రూ.6.21 లక్షలు ఆదిలాబాద్ వన్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదుగురు బాధితులు సు మారు రూ.30 లక్షలు నష్ట పోయినట్లు గుర్తించారు. ప్ర జల నుంచి డబ్బులు వసూ లు చేసిన అనంతరం వెబ్ సైట్‌ను మూసివేసి, పెట్టుబ డులు తిరిగి చెల్లించకుండా నిందితులు కాలయాపన చేసినట్లు పోలీసుల విచా రణలో వెల్లడైంది. బాధితు లు డబ్బులు తిరిగి ఇవ్వాల ని కోరినప్పటికీ, మరికొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెబు తూ తప్పించుకున్నట్లు ఆరో పణలు ఉన్నాయి.

**నిందితుల వివరాలు:** ఎ1. పొలమారశెట్టి రత్న రాజు (47), తండ్రి ప్రకాష్ రావు, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ వ్య వస్థాపకుడు. (అరెస్ట్)ఎ2. దొండపాటి లక్ష్మణరావు ఏ లాజరస్ (46), తండ్రి సోమ రాజు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు. (అరె స్ట్)ఎ3. గోపికృష్ణ -- సంస్థ ప్రతినిధి.ఎ4. అజీమ్ ఖాన్ -- సంస్థ ప్రతినిధి.ఎ 5. గా జుల ప్రమోద్ కుమార్ -- ఏ జెంట్, వరంగల్.ఎ6. వేము నూరి సుధీర్ -- ఏజెంట్, వ రంగల్.

**ఆస్తులు, సెల్‌ఫోన్లు స్వాధీనం**

ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుల్లో ఇద్దరిని పోలీ సులు అరెస్ట్ చేశారు. దర్యా ప్తులో భాగంగా నిందితుల కు సంబంధించిన జహీ రా బాద్, రాజమండ్రికి సంబం ధించిన ఆస్తులు, సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నా రు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఆర్థిక లావాదే వీలను పరిశీలిస్తూ మిగిలిన నిందితుల పాత్ర, ఇతర బా ధితుల వివరాలు, మోసాని కి గురైన మొత్తం నగదు వివరాల ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసా గిస్తున్నారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు**

క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఆన్ లైన్ ప్రచారాలు, జూమ్ మీ టింగ్‌లు, ఏజెంట్ల మాటలు నమ్మి కష్టార్జిత డబ్బులను పెట్టుబడిగా పెట్టవద్దని తెలి పారు. ఏదైనా పెట్టుబడి ప థకంలో చేరే ముందు ఆ సం స్థ విశ్వసనీయత, చట్టబద్ధ తను పూర్తిగా పరిశీలించా లని సూచించారు.ఇలాంటి మోసాలకు గురైనవారు వెం టనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, సై బర్ ఆర్థిక మోసాలకు గురై తే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమా చారం అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్ట ర్ బి. సునీల్ కుమార్, ఎస్ ఐ లు అశోక్, సంజయ్, సి బ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

దేశాభివృద్ధనే మంత్రంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని కొనియాడారు. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చినట్లు చెప్పారు. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. తమిళనాడు అభివృద్ధికి అండగా ఉండటంతో పాటు విజయ్ ప్రభుత్వానికి చేయూత అందిస్తామన్నారు. చెన్నైలో రూ.13 వేల కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో 5 నగరాలకే పరిమితమైన మెట్రో రైలు సేవలు ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయని గుర్తు చేశారు. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. "కొన్ని రోజుల క్రితం మీ అందరి ఆశీస్సులతో ప్రభుత్వాధినేతగా నేను 25 ఏళ్ల ముఖ్యమైన మైలురాయిని పూర్తి చేశాను. నేనెప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందనే మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాను. ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్రాల అంచనాలను నేను స్వయంగా అర్థం చేసుకున్నాను. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించడం సహా ప్రతి రాష్ట్రం తమ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశాను. దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయడం అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' లేదా 'వోకల్ ఫర్ లోకల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తమిళనాడుకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. విజయ్ ప్రభుత్వానికి కేంద్రం చేయూత అందిస్తోంది. దేశ తయారీరంగం అభివృద్ధిలో తమిళనాడు పాత్ర ఎంతో ఉంది. తయారీ రంగంలో తమిళనాడు మిగతా రాష్ట్రాల కంటే ముందుంది. తమిళనాడు అభివృద్ధిని చూసి కేంద్రం గర్విస్తోంది. పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది. రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. తమిళనాడుకు వచ్చే ప్రాజెక్టుల వల్ల వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది.



పార్టీలకు అతీతంగా తమిళనాడు నాయకత్వంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. సంవత్సరాలు గడిచినా, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన నిబద్ధత స్థిరంగా ఉందన్నారు. "ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరుణానిధి, జయలలితతో మాట్లాడే అవకాశాలు చాలాసార్లు నాకు లభించాయి. నేను ప్రధానమంత్రి అయిన తర్వాత జయలలిత, పన్నీర్‌సెల్వం, పళనిస్వామి, ఎం.కె. స్టాలిన్‌లతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. ప్రభుత్వాలు మారినప్పటికీ, తమిళనాడును అభివృద్ధి చేయాలనే, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనే నా సంకల్పం మాత్రం అలాగే ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌తో కలిసి ఈ ప్రయాణాన్ని ముందుకు సాగిస్తున్నాం." అని అన్నారు.

"పట్టణీకరణ అనేది ఒక సవాలు కాదని, అది ఒక అవకాశమని నేను ఎప్పుడూ నమ్ముతాను. ఇందులో ప్రజా రవాణా కీలక పెద్ద పాత్ర పోషిస్తుంది. మెరుగైన రవాణా వ్యవస్థ కోసం కేవలం రోడ్లు వెడల్పు చేస్తే సరిపోదు. ఆధునిక నగరాలకు సమగ్రమైన మౌలిక సదుపాయాలు అవసరం. అందుకే గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా మెట్రో నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాం. 2014లో దేశంలోని 5 నగరాల్లో మాత్రమే మెట్రోలు నడిచేవి. ఈరోజు దేశవ్యాప్తంగా 25 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులో ఉన్నాయి."

**సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రధాని ప్రయాణం**

అంతకుముందు 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో దిగిన ప్రధానికి గవర్నర్ అర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వెలుపల ప్రధాని కాసేపు రోడ్‌షో నిర్వహించి కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం 4వేల 900 కోట్లతో నిర్మితమైన చెన్నై మెట్రో ఫేజ్-2లోని పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. స్వయంగా ఖూ× చెల్లింపు చేసి టికెట్ తీసుకున్న మోదీ, పోరూర్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు.

**ఐఐటీ మద్రాస్‌లో బ్రెయిన్ సెంటర్ జాతికి అంకితం**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 3వేల 700 కోట్లతో చీ౯-744, చీ౯-83 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. పలు రైల్వే లైన్లు సహా పోర్టుల సామర్థ్యాలను పెంచే ప్రాజెక్టులు, అలాగే ఆధునికీకరించిన 5 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఐఐటీ మద్రాస్‌లో సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని, మనిషి మెదడుకు సంబంధించిన 3ఐ అట్లాస్ మిషన్‌ను, స్ట్రోక్ అట్లాస్‌ను ఆవిష్కరించారు. చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లోనూ ప్రధాని పాల్గొన్నారు.

# ఆ చట్టాన్ని సవరించాల్సిందే

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సంస్కరణలపై రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సులు చేసింది. కీలకమైన పోటీ పరీక్షలు జరిగే రోజుల్లో ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు లేదా బహిరంగ సభలకు జిల్లా యంత్రాంగాలు అనుమతులు ఇవ్వకూడదని తెలిపింది. దీనివల్ల పరీక్షలకు ముందుగానే సజావుగా ట్రాఫిక్, శాంతిభద్రతల ఏర్పాట్లు ఉండేలా చూడటంతో పాటు, బాహ్య అవాంతరాల వల్ల ఏ అభ్యర్థి కూడా ప్రభావితం కాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడింది. రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని విద్యా, మహిళా, శిశు, యువజన, క్రీడల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణలు, దాన్ని బలోపేతం చేయడం' అనే అంశంపై రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు నివేదికను సమర్పించింది. 'కీలకమైన పరీక్షల జరిగే రోజు బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీల వంటివి అభ్యర్థులకు ఇబ్బందులు కలిగిస్తాయి. దీంతో వారు ఎగ్జామ్‌కు లేట్ అయ్యి రిపోర్టింగ్ టైమ్‌కు పరీక్ష కేంద్రానికి వెళ్లలేకపోవచ్చు. అందుకే పరీక్షల రోజున ఎలాంటి ర్యాలీ, ఊరేగింపు లేదా ఇతర బహిరంగ సమావేశాలకు జిల్లా యంత్రాంగాలు అనుమతి ఇవ్వకూడదు. ఎగ్జామ్స్ నాడు ర్యాలీలు, ఊరేగింపులను నిషేధించే అధికారాన్ని జిల్లా యంత్రాంగాలకు ఇచ్చేందుకు వీలుగా 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్- 2024'ను సవరించాలి' అని ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది.

**'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'**

చిన్నపాటి ఆలస్యం వల్ల సంవత్సర కాలం పాటు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది. 'ఆలస్యంగా వచ్చే అభ్యర్థుల నుంచి డిక్లరేషన్ తీసుకొని



కేవలం మిగిలిన సమయానికి మాత్రమే పరీక్ష రాయనివ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థికి అదనపు సమయం ఇవ్వకూడదు. పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్లు సంతకాలు తీసుకోవడం, ఇతర తనిఖీ ప్రక్రియలు చేయడం వల్ల విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటుంది. అందుకే అభ్యర్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా పరీక్షా సమయం మధ్యలో కాకుండా ఎగ్జామ్‌కు ముందు లేదా తర్వాత ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం ప్రత్యేకంగా 15 నిమిషాల సమయాన్ని కేటాయించాలి' అని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులు చేసింది.

**మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్**

అయితే, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికపై కాంగ్రెస్ స్పందించింది. అహంకారం వీడి, విద్యా సంస్కరణలపై పార్లమెంట్ కమిటీ నివేదికను మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని సూచించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో అవకతవకలు, నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని ఆరోపించింది. 3నెలల క్రితం ఎన్‌టీఏ అంశం ఒక యువజన నిరసన ఉద్యమానికి దారితీసిందని, అయితే ఇప్పుడు జ్ఞానేశ్ కుమార్ వివాదం దానిని కప్పివేస్తోందని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. 'ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వివాదం వార్తల్లో ఆధిపత్యం చెలాయిస్తోంది. కానీ మూడు నెలల క్రితం ఎన్‌టీఏ వివాదం యువజన నిరసన ఉద్యమానికి నాంది పలికింది. ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సూచనలను మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. మోదీ ప్రభుత్వం తనకు ఉన్న కొద్ది సమయంలో అహంకారాన్ని వీడి, ఈ నివేదికను సీరియస్‌గా తీసుకుంటుందని ఆశిస్తున్నాం. మాకు తెలిసినంత వరకు ఎన్‌టీఏ నిర్వహించిన పరీక్షలలో 9 పేపర్ లీక్‌లు, అవకతవకలు జరిగాయి. అసలు ఏం తప్పు జరిగిందో అంగీకరించడానికి కూడా విద్యా మంత్రిత్వ శాఖ నిరాకరిస్తున్నప్పుడు పేపర్ లీకేజీపై నిష్పక్షపాత విచారణకు లేదా జవాబుదారీతనంపై ఇంకేం ఆశ ఉంటుంది?' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.

**ఎన్‌టీఏ వ్యాపార సంస్థగా మారిపోయింది**

ఎన్‌టీఏ 'సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్- 1860' కింద ఒక సొసైటీగా నమోదైందని జైరాం రమేశ్ చెప్పారు. ఇది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైన చట్టబద్ధమైన సంస్థ కాదన్నారు. అందువల్ల ఎన్‌టీఏ జవాబుదారీతనం, పార్లమెంటరీ పర్యవేక్షణ పరిమితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌టీఏ నిర్మాణం, రూపకల్పన పారదర్శకంగా లేవని ఆరోపించారు. పైగా ఇవి పేపర్ లీక్ మాఫియాకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కేవలం ఆర్థిక లాభాలు ఆర్జించే వ్యాపార సంస్థగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. నిధులను విద్యార్థులకు సాయం చేయడానికి, పరీక్షల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడానికి వినియోగించడానికి బదులుగా రూ. 590 కోట్ల మిగులు ఆదాయాన్ని వడ్డీ కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టిందని మండిపడ్డారు.

# ప్రభుత్వం భయపడుతోంది

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, "గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. "ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు" అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. "తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు" అని రంకా తెలిపారు. తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు. ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. "నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. "ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా?**

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ చేపట్టిన నిరసనలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీశాయి. ఈ నిరసనలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా దళాలను ఢిల్లీకి తరలించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆదివారం ఆరోపించింది. ఢిల్లీని ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారని తీవ్రంగా విమర్శించింది. నివారణ అరెస్టు తర్వాత కోర్టు నుంచి విడుదలైన సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. "ఒక్క వ్యక్తిని కాపాడేందుకు దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ఎందుకు కాపాడుతున్నారు? 2024 ఎన్నికలకు సంబంధించి లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన తీరుపై ఆయనకు ఏమైనా రహస్యాలు తెలుసా?" అని సౌరవ్ దాస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సీఈసీ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఈ నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "గత కొన్ని రోజులుగా ఢిల్లీ నగరాన్ని మొత్తం ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారు. నిరసనలను అడ్డుకునేందుకు నక్సల్ ప్రాంతాలు, బెంగాల్, కశ్మీర్ నుంచి ప్రత్యేక దళాలను, సరిహద్దుల నుంచి బీఎస్ఎఫ్ సిబ్బందిని విమానాల్లో తరలించారు. దాదాపు 30,000 నుంచి 40,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు" అని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సౌరవ్ దాస్ అన్నారు.

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 'ఢిల్లీలో నిలిపివేసిన ఇంటర్నెట్ సేవలను వెంటనే పునరుద్ధరించాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా మెట్రో రైలు సేవలను యథావిధిగా నడపాలి. లాయర్ల విధులకు అడ్డంకులు సృష్టించకూడదు. ఓ ఒక్క న్యాయవాదిని వృత్తిపరమైన బాధ్యతలు నిర్వర్తించకుండా అడ్డుకోవడానికి వీలు లేదని' సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాగే ఢిల్లీ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అనవసరమైన బారికేడ్లను వెంటనే తొలగించాలని స్పష్టం చేసింది. అంతేకాదు, 'అక్టోబర్? 10న ఏ ఆంక్షలు విధించారు ఎందుకు విధించారు అనే దానిపై వచ్చే వారం పూర్తి వివరాలతో వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయాలని' కేంద్రాన్ని ఆదేశించింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై, ఫారమ్ 6పై ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆజ్ఞలతో ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు మరికొన్ని విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్? వద్ద నిరసనలకు పిలుపునిచ్చాయి. దీనితో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముంబయి నుంచి ఢిల్లీ బయలుదేరిన అభిజీత్ దీప్కేతోపాటు, పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త..
## రైల్వేలో 3,548 ఉద్యోగాలకు నోటిఫికేషన్

భారతీయ రైల్వే నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (చీూజ - గ్రాడ్యుయేట్) కింద 3,548 ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రైల్వే కార్యకలాపాలు, పరిపాలనలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు గ్రాడ్యుయేట్లకు ఇది ఒక గొప్ప అవకాశమని ప్రకటనలో పేర్కొంది. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా మొత్తం నాలుగు కేటగిరీలలో పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో అత్యధికంగా 2,750 గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు ఉండగా, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు 371, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ పోస్టులు 300, చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టులు 127 ఉన్నాయి. కమర్షియల్, ట్రైన్ ఆపరేషన్స్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడవ కేంద్ర వేతన సంఘం (7ష్ట జూజ) సిఫార్సుల ప్రకారం వేతనాలు ఉంటాయి. చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టుకు పే లెవల్ 6 కింద రూ.35,400 ప్రారంభ మూల వేతనం లభిస్తుంది. మిగిలిన మూడు కేటగిరీల (గూడ్స్ ట్రైన్ మేనేజర్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్) పోస్టులకు పే లెవల్ 5 కింద రూ.29,200 ప్రారంభ మూల వేతనం ఉంటుంది. వీటికి అదనంగా ఇతర అలవెన్సులు కూడా వర్తిస్తాయి. అక్టోబర్ 8న ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ, నవంబర్ 6 రాత్రి 11:59 గంటలకు ముగుస్తుంది. పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 8 చివరి తేదీ కాగా, దరఖాస్తులో మార్పులు చేసుకునేందుకు నవంబర్ 9 నుంచి 18 వరకు అవకాశం కల్పించారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 2027 జనవరి 1 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం రిజర్వ్డ్ కేటగిరీల అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి. రెండు దశల కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అయితే, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్ పోస్టులకు తప్పనిసరి అయిన కంప్యూటర్ బేస్డ్ టైపింగ్ స్కిల్ టెస్ట్‌ను ఈసారి మినహాయించినట్లు రైల్వే తెలిపింది. ఉద్యోగంలో చేరిన తర్వాత వారి టైపింగ్ నైపుణ్యాన్ని పరిశీలిస్తారని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఖాళీల పూర్తి వివరాలు, అర్హతలు, రిజర్వేషన్ల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ rrb.indianrailways.gov.in ను సందర్శించాలని రైల్వే శాఖ సూచించింది.

## దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఓట్ల చోరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించింది. మోదీ, షా కలిసి దేశంలో ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించింది. నిరసనకారులను అణచివేయడానికి ఢిల్లీలో ఏకంగా సుమారు 32,000 మంది పోలీసులను మోహరించారంటేనే, మోదీ ప్రభుత్వంలో ఎంతటి భయం దాగి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేసింది. ఆదివారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర ఆరోపణలు చేశారు.

**'ఈసీ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాశాం'**

ఈసీ నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాసినట్లు వివరించారు. సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ సహా ఇతర కీలక నేతలతో కలిసి సీజేఐను కలవనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగబద్ధమైన సంస్థ. స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలదు. అయినప్పటికీ, మిగిలిన ఇద్దరు కమిషనర్లను జ్ఞానేశ్? కుమార్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోనివ్వడం లేదు. అంతేకాదు, ఎన్నికల సంఘంలో జరుగుతున్న అవకతవకల గురించి మిగిలిన ఇద్దరు ఈసీ కమిషనర్లు బహిర్గతం చేశారు. కానీ, అందుకు సంబంధించి కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదంతా అధికార పార్టీకి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేందుకు ఆ సంస్థను దెబ్బతీస్తున్నారు." 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని మల్లిఖార్జున ఖర్గే తప్పుపట్టారు. ఈ చట్టం ద్వారా భారత రాష్ట్రపతికి గానీ, ప్రధాన న్యాయమూర్తికి గానీ, లేని వినూత్నమైన మినహాయింపులను, రక్షణలను కేవలం ఒక్క చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు మాత్రమే ఎందుకు కల్పించారని ప్రశ్నించారు. సీఈసీ చేసే తప్పులకు జీవితాంతం ఎలాంటి శిక్షలు లేకుండా మినహాయింపు ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర అని ఆరోపించారు. ఈవీఎంలు, ఓట్ల దొంగతనం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్ర అని అన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్రచికిత్స తర్వాత త్వరగా కోలుకుంటారు



హైదరాబాద్‌లోని తాజ్ వివాంతా వేదికగా అమోర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటాలజీ ఆధ్వర్యంలో వైద్య నిపుణుల కోసం ఒక ప్రత్యేక సదస్సు ఘనంగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ సర్జన్లు, గ్యాస్ట్రోఎంటాలజిస్టులు, వైద్య నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని ఆధునిక శస్త్రచికిత్స విధానాలు, క్లినికల్ ఆధారాలు, జీవక్రియ (మెటబాలిక్), జీర్ణకోశ సమస్యలకు మెరుగైన వైద్య సేవలపై చర్చించారు.
దక్షిణ భారతదేశంలోని నగరాల్లో మారుతున్న జీవనశైలి కారణంగా జీవక్రియ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఈ సైంటిఫిక్ వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో అధిక బరువు (ఒబెసిటీ), మెటబాలిక్ సిండ్రోమ్, ప్రారంభ దశలోనే వస్తున్న టైప్-2 డయాబెటిస్ (డయాబెసిటీ) విపరీతంగా పెరుగుతున్నాయని హెల్త్ నిపుణులు తెలిపారు. తాత్కాలిక బరువు నియంత్రణ పద్ధతుల నుంచి శాస్త్రీయ ఆధారిత, శాశ్వత శస్త్రచికిత్స పరిష్కారాల వైపు రోగులు మారాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

**దీర్ఘకాలిక సమస్యల నుంచి పూర్తి ఉపశమనం పొందవచ్చు**

ఈ సదస్సులో అమోర్ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ బేరియాట్రిక్ సర్జరీ విభాగాల డైరెక్టర్ డాక్టర్ వై. కృష్ణ మోహన్ "ఎవిడెన్స్-బేస్డ్ ఒబెసిటీ సర్జరీ: కరెంట్ సినారియోస్" అనే అంశంపై కీనోట్ ప్రసంగం చేశారు. ఆధునిక లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీలు తీవ్రమైన ఊబకాయం, దానితో ముడిపడి ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల జీవితాలను ఎలా మెరుగుపరిచాయో ఆయన వివరించారు. రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్రచికిత్స సమయంలో సమస్యలు తగ్గి, త్వరగా కోలుకోవడానికి వీలవుతుందని తెలిపారు. స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ, రూక్స్-ఎన్-వై గ్యాస్ట్రిక్ బైపాస్ వంటి చికిత్సల ద్వారా టైప్-2 డయాబెటిస్, రక్తపోటు, నిద్రలో శ్వాస సమస్యలు (స్లీప్ అప్నియా), ఫ్యాటీ లివర్ వ్యాధి (ఎన్?ఏఎఫ్?ఎల్?డీ) వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పూర్తి ఉపశమనం పొందవచ్చని స్పష్టమైన ఆధారాలతో వివరించారు. "హైదరాబాద్ లాంటి వేగవంతమైన నగర జీవితంలో ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెటబాలిక్ ముప్పు పెరుగుతోంది. బేరియాట్రిక్ సర్జరీని కేవలం అందం కోసం చేసుకునేదిగా కాకుండా, ఒక అత్యవసరమైన, శాస్త్రీయ ఆధారిత చికిత్సగా గుర్తించాలి" - డాక్టర్ వై. కృష్ణమోహన్, అమోర్ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ బేరియాట్రిక్ సర్జరీ విభాగాల డైరెక్టర్ డాక్టర్ వై.కృష్ణమోహన్ భారతీయ బేరియాట్రిక్ సర్జరీ రంగంలో ప్రముఖులు. 2005లో దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి బేరియాట్రిక్ సర్జరీని ఆయన నిర్వహించారు. గడిచిన 20 ఏళ్లలో దాదాపు 3,500 బేరియాట్రిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధునాతన వైద్య కార్యక్రమాల వెనుక ఉన్న క్లినికల్ దృక్పథాన్ని వివరించారు.
"అధునాతన బేరియాట్రిక్ ప్రొసీజర్లు, హై-రిస్క్ కేసులను సురక్షితంగా నిర్వహించడానికి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాలు ఎంతో అవసరం. మల్టీ డిసిప్లినరీ టీమ్ సపోర్ట్, ప్రపంచ స్థాయి వసతులు, అత్యాధునిక శస్త్రచికిత్స పరికరాలను సమన్వయం చేయడం ద్వారానే ఇలాంటి ప్రత్యేక యూనిట్లను విజయవంతంగా నిర్వహించగలం. ఈ సమగ్ర విధానం ద్వారా అమోర్ ఆసుపత్రిలో వైద్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాం" ఈ సర్జికల్ చర్చలకు కొనసాగింపుగా, సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజిస్ట్ డాక్టర్ అభినయ రాటకొండ "డిసీజ్ బర్డెన్, మెటబాలిక్ రిస్క్, ఛేంజింగ్ పర్స్పెక్టివ్స్" అనే అంశంపై ప్రసంగించారు. పట్టణ ప్రాంతాల్లో మెటబాలిక్ సిండ్రోమ్ ప్రభావం, కొత్త డయాగ్నోస్టిక్ పద్ధతులు, సమగ్ర చికిత్స విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ అధికారిక ఉపన్యాసాల అనంతరం జరిగిన ప్యానెల్ చర్చలో వైద్యులు క్లిష్టమైన కేసులను సమీక్షించుకోవడంతో పాటు, రోగుల సంరక్షణకు సంబంధించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# రేవంత్ ఎలివేషన్ మాములుగా లేదుగా



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి దూకుడుగానే వెళ్తున్నారు. పిసిసి అధ్యక్షుడిగా.. పార్లమెంటు సభ్యుడిగా.. ముఖ్యమంత్రిగా ఇలా భిన్న రకాల పాత్రలను పోషించారు. అందులో విజయవంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహాసముద్రం లాంటిది. కాళ్లలో కట్టెలు పెట్టేవారు పెడుతూనే ఉంటారు. ఇబ్బంది పెట్టేవారు పెడుతూనే ఉంటారు. కాకపోతే వాటిని అధిగమించి ఆ స్థాయిలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. దీనిని రేవంత్ రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ భేటీ జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వారంతా కూడా సర్ నిబంధన మీద తీవ్రంగా చర్చించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఫోటో చాలా ఆలస్యంగా సోషల్ మీడియాలోకి వచ్చింది. అందులో కేరళ ముఖ్యమంత్రి.. కర్ణాటక ముఖ్యమంత్రి.. రాహుల్ గాంధీ.. సోనియాగాంధీ.. ప్రియాంక గాంధీ.. మల్లికార్జున కార్గే వంటి వారు ఉన్నారు. వారందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. గ్రూప్ ఫోటోలో రేవంత్ రెడ్డి మాత్రమే తన స్వాగ్ చూపించారు. కాలు మీద కాలు వేసుకుని కే జి ఎఫ్ ఎలివేషన్ ను కళ్ళ ముందు కనిపించేలా చేశారు. రేవంత్ రెడ్డి మొదట్లో కాస్త అధిష్టానం వైఖరి వల్ల ఇబ్బంది పడ్డారు. అధిష్టానం కూడా ఆయనను ఇబ్బంది పెట్టింది. కొన్ని విషయాలలో రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు కాలేదు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రేవంత్ రెడ్డి మీద వ్యతిరేక కథనాలను ప్రసారం చేసింది. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా కామెంట్లు పెట్టింది. ఆ తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన దారికి తెచ్చుకున్నారు. కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ పెద్దలను కలిసి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేలా చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడారు. ఒకరకంగా నేషనల్ పాలిటిక్స్ లో రేవంత్ రెడ్డి ఎక్స్పోజ్ అవుతున్నారు. మరోసారి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత నేషనల్ పాలిటిక్స్ లోకి వెళ్లి పోతానని ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దీనికి తగ్గట్టుగానే రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇటీవల అస్సాంలో ఓ పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తన రాజకీయ వ్యవహారాలను బయటపెట్టారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల నిబంధనలను మొహమాటం లేకుండా వ్యతిరేకించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తన లక్ష్యమని ప్రకటించారు. అంతేకాదు నరేంద్ర మోడీ పరిపాలన విధానాన్ని బ్రిటిష్ పరిపాలన విధానంతో పోల్చి విమర్శించారు. తద్వారా రేవంత్ రెడ్డి బిజెపితో యుద్ధమే అన్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ.. బిజెపి దోస్తీ వ్యవహారం సాగుతోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాలు మీద కాలు వేసుకుని కూర్చున్న ఫోటోను ఆయన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద రేవంత్ రెడ్డికి పట్టు పెరిగిపోయిందని.. ఇక ఆయనకు డోకా లేదని కామెంట్లు చేస్తున్నారు.

# గోవా-హైదరాబాద్ డ్రగ్స్ నెట్‌వర్క్‌పై పోలీసుల ఉక్కుపాదం

గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్న నెట్‌వర్క్‌పై తెలంగాణ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఈగల్ బృందం, హైదరాబాద్ సిటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి, పరారీలో ఉన్న నిందితుడు కస్టోడియో ఫెర్నాండెస్ అలియాస్ క్రిస్టీని గోవాలో అరెస్టు చేశారు. పంజాగుట్ట డ్రగ్స్ కేసు విచారణలో గోవాతో సంబంధాలు బయటపడటంతో పోలీసులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించారు. నిందితుడు గోవాలో ఉన్నట్లు సమాచారం అందడంతో పక్కా ప్రణాళిక ప్రకారం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

**పంజాగుట్ట కేసుతో వెలుగులోకి గోవా లింకులు**

గతంలో పంజాగుట్ట పోలీసులు నిర్వహించిన దర్యాప్తులో 13 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల చరస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా డ్రగ్స్ సరఫరా వెనక ఉన్న వ్యక్తులు, వారి మధ్య సంబంధాలు, నగదు లావాదేవీలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నారా? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

**తెలంగాణకు చెందిన 25 మందికిపైగా వ్యక్తుల**



**వివరాల సేకరణ**

నిందితుడి మొబైల్ ఫోన్‌లో హైదరాబాద్‌కు చెందిన పలువురి పేర్లు, ఫోన్ నంబర్లను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న తెలంగాణకు చెందిన 25 మందికి పైగా వ్యక్తుల వివరాలను సేకరించారు. అయితే జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన వారంతా నేరానికి పాల్పడినట్లు భావించలేమని, వారి పాత్రపై దర్యాప్తు ద్వారా స్పష్టత రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**మొబైల్ డేటా, బ్యాంకు లావాదేవీలపై నిఘా**

నిందితుడి మొబైల్ ఫోన్ డేటా, బ్యాంకు లావాదేవీలను విశ్లేషిస్తూ పోలీసులు కీలక ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. గోవా నుంచి హైదరాబాద్‌కు వచ్చి డ్రగ్స్ సరఫరా చేసి, నగదు వసూలు చేసినట్లు అనుమానిస్తున్న వ్యక్తులను కూడా విచారిస్తున్నారు. డ్రగ్స్ కొనుగోలుదారులు, సరఫరాదారుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు, ఆర్థిక లావాదేవీలు ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది.

**ఇతర నగరాలకూ విస్తరించిన దర్యాప్తు**

గోవాతో పాటు బెంగళూరు, ముంబయి, దిల్లీ తదితర నగరాల్లోని అనుమానిత సరఫరాదారులు, కొనుగోలుదారుల వివరాలపైనా అధికారులు నిఘా పెట్టారు. ఈ నెట్‌వర్క్ వెనక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించడం, డ్రగ్స్ సరఫరా మార్గాలను ఛేదించడం పోలీసుల లక్ష్యంగా ఉంది. రానున్న రోజుల్లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు ఇలాంటి అక్రమ సరఫరా వ్యవస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 'ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా'

-మొదటిపేజీ తరువాయి

చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలన్న మంత్రి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడటం ఎన్నికల సంఘం బాధ్యత అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హులైన వారి ఓట్లు ఎన్ని? అర్హులైన వారి ఓట్లు పొరపాటున తొలగించారా? అనే అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓట్ బచావో, దేశ్ బచావో నినాదంతో పోరాడాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు.
"బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఇదే నా సవాల్. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా. తేదీ, సమయం చెప్పండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు. హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల ఓట్ల సవరణ పేరుతో తీసేశారు. ఓట్ల తొలగింపుపై రికార్డులను పరిశీలించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులుంటే వాటిని సరిదిద్దుకుందాం. మా నాన్న పేరులో చిన్న తేడా చూపి, నా ఓటు తొలగించే ప్రయత్నం జరిగింది."
ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని మంత్రి పొన్నం ఆరోపించారు. తెలంగాణలోనే 70 లక్షల ఓట్లు, కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 40 లక్షల ఓట్లు పోయాయన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని, అంతేగానీ ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన వారికి అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. ఓటు కోల్పోయిన వారిని ఒక్కరినైనా తీసుకురాగలరా?
సర్ ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలోని ఓటరు జాబితా నుంచి పేరు డిలీట్ అయిన ఒక్క ఓటరునైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా? అని ప్రశ్నించడంతో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ దీటుగా స్పందించారు.

## యాసంగి పంటలు వేయొద్దు.. నీరు ఇవ్వలేం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం కేవలం తెలంగాణకే పరిమితం కాదు. మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంది. దానివల్ల ప్రజలందరూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి. నీటి కొరత పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని రెండో పంట వేయకుండా ఉండాలని మంత్రి కోరారు.

## డబుల్ బొనాంజా!

-మొదటిపేజీ తరువాయి

భరోసా, 53 లక్షల మందికి గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి 6 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సాయం అందుతోందని, 12.5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి దశలో 4.5 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నామని, హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి వస్తే, కుటుంబ పెద్ద మరణించినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రక్షణ కలుగుతుందన్నారు. ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లించనుందని పేర్కొన్నారు. ఈ పథకంతో పాటు రాజీవ్ యువ వికాసం పథకాన్ని కూడా నవంబర్ 19న ప్రారంభించనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం అన్నారు.

## హైదరాబాద్‌లో నీటి సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి



పరిస్థితులు నెలకొంటుండగా, నీటి అవసరాల కోసం ట్యాంకర్లపై ఆధారపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. రానున్న రోజుల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.
హైదరాబాద్‌లో భూగర్భ జలాల పరిస్థితి ఎంతగా దిగజారిందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది సెప్టెంబర్ చివరితో పోలిస్తే ఈ ఏడాది భూగర్భజల మట్టాలు ఏకంగా 6.85 మీటర్ల మేర ఎక్కువ లోతుకు చేరాయి. ఆగస్టుతో పోల్చినా సెప్టెంబర్ చివరికి భూగర్భ జలాలు మరింత తగ్గాయి. ప్రస్తుతం సగటున 11.58 మీటర్ల లోతులో నీటి మట్టాలు నమోదవుతున్నాయి. నగర పరిధిలోని 76 శాతానికిపైగా ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు పడిపోయాయి. కేవలం 24 శాతం ప్రాంతాల్లో మాత్రమే 10 మీటర్లు లేదా అంతకంటే తక్కువ లోతులో నీరు అందుబాటులో ఉంది. దీంతో బోర్ల ద్వారా నీటిని పొందడం కష్టతరమవుతోంది.

**క్యూర్ పరిధిలోనూ తగ్గిన నీటి మట్టాలు**

హైదరాబాద్ పట్టణ ప్రాంత అభివృద్ధి పరిధి (క్యూర్)లోని 49 మండలాల్లో వర్షపాతం లోటు భూగర్భజలాలపై ప్రభావం చూపుతోంది. సెప్టెంబరు చివరి నాటికి సాధారణంగా 619 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 457 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అంటే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాల పునరుద్ధరణకు ఆటంకం ఏర్పడింది. ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరు చివరికి నీటి మట్టాలు మరో 0.38 మీటర్లు తగ్గాయి

**ఈ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం**

కూకట్‌పల్లి, అమీర్‌పేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంకర్‌పల్లి, కేపీహెచ్‌బీ, కుత్బుల్లాపూర్, సరూర్‌నగర్, జీడిమెట్ల, ఎస్సార్‌నగర్, దుండిగల్, చెంగిచెర్ల, ఫతుల్లాగూడ, హఫీజ్‌పేట, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో భూగర్భజలాలు గణనీయంగా తగ్గాయి. ఈ ప్రాంతాల్లో బోర్లపై ఆధారపడే కుటుంబాలు నీటి లభ్యతపై ఆందోళన చెందుతున్నాయి. అపార్ట్‌మెంట్లు, నివాస సముదాయాల్లోనూ నీటి సరఫరా నిర్వహణ కీలకంగా మారుతోంది.

**ట్యాంకర్లకు పెరుగుతున్న డిమాండ్**

భూగర్భ జలాల పతనం ప్రభావం జలమండలి ట్యాంకర్ల బుకింగ్‌లపై స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా అక్టోబర్ మొదటి వారంలో రోజుకు 3,000 నుంచి 3,500 ట్యాంకర్లు బుక్ అవుతుంటాయి. అయితే ప్రస్తుతం ఈ సంఖ్య సగటున 5,500కు చేరింది. కొన్ని రోజుల క్రితం ఏకంగా 6,500 ట్యాంకర్ల వరకు బుకింగ్‌లు నమోదయ్యాయి. దీంతో నీటి అవసరాలు తీర్చుకోవడానికి ట్యాంకర్లపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతోందని అర్థమవుతోంది.

**నీటి పొదుపే పరిష్కారం**

భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించేందుకు వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. భవనాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు, భూగర్భజలాల పునరుద్ధరణకు ప్రభుత్వ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలి. ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో హైదరాబాద్‌లో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

బిజినెస్

# ఆన్‌లైన్ షాపింగ్ జోరు..

## 48 గంటల్లో రూ.24,000 కోట్ల సేల్స్!

దసరా, దీపావళి వంటి పండుగల సీజన్ వచ్చిందంటే చాలు.. కొత్త బట్టలు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు లాంటి వస్తువులు కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. ముఖ్యంగా.. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ డీల్స్ అందుబాటులో ఉండటంతో షాపింగ్ చేసేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈసారి కూడా పండుగల సేల్స్‌లో ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలు ప్రారంభించిన సేల్స్‌కు వినియోగదారుల నుంచి భారీ స్పందన లభించింది. కేవలం 48 గంటల్లోనే (రెండు రోజుల్లో) ఏకంగా రూ.24,200 కోట్ల విలువైన వస్తువులు అమ్ముడైనట్లు రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదిక వెల్లడించింది.



### రెండు రోజుల్లోనే..

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, జియో వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పండుగల సేల్స్ ప్రారంభం కావడంతో ఆన్‌లైన్ షాపింగ్ ఊపందుకుంది. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం.. మొదటి రెండు రోజుల్లోనే దేశవ్యాప్తంగా సుమారు 6 కోట్ల నుంచి 6.5 కోట్ల మంది వినియోగదారులు ఈ సేల్స్‌లో పాల్గొన్నారు. వీరు మొత్తం 8 కోట్ల నుంచి 9 కోట్ల వరకు ఆర్డర్లు చేసినట్లు అంచనా. సాధారణ రోజుల్లో జరిగే వ్యాపారంతో పోలిస్తే ఈ రెండు రోజుల్లో నమోదైన అమ్మకాలు సుమారు ఆరు రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం. అంటే, పండుగల సమయంలో ఆన్‌లైన్ షాపింగ్‌కు ప్రజలు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు.. నిత్యావసరాలు, ఇతర వస్తువులను తక్కువ సమయంలో ఇంటికి చేర్చే క్విక్ కామర్స్ సేవలకు కూడా డిమాండ్ పెరిగింది. ఈ విభాగంలో సాధారణ రోజులతో పోలిస్తే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక వ్యాపారం నమోదైనట్లు నివేదిక పేర్కొంది.

### స్మార్ట్‌ఫోన్ సేల్స్ ఇలా

ఈ పండుగల సేల్స్‌లో స్మార్ట్‌ఫోన్లు అత్యధిక అమ్మకాలు సాధించిన ఉత్పత్తులుగా నిలిచాయి. కొత్త ఫోన్లు కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ డిస్కౌంట్లు, పాత ఫోన్లపై ఎక్స్ఛేంజ్ ఆఫర్లు అందుబాటులో ఉండటంతో చాలామంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. నివేదికలో వెల్లడైన.. మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్ల వాటా 38 నుంచి 40 శాతం వరకు ఉంది. వీటి విలువ సుమారు రూ.9,100 కోట్ల నుంచి రూ.9,600 కోట్లుగా అంచనా వేశారు.

### గృహోపకరణాలకు డిమాండ్

స్మార్ట్‌ఫోన్ల తర్వాత కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు మంచి అమ్మకాలను నమోదు చేశాయి. టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులను కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపించారు. ఈ విభాగం మొత్తం అమ్మకాల్లో 25 నుంచి 27 శాతం వాటాను దక్కించుకున్నట్లు నివేదిక అంచనా వేసింది. వీటి అమ్మకాల విలువ సుమారు రూ.6,000 కోట్ల నుంచి రూ.6,500 కోట్ల వరకు ఉంది.

### ఫ్యాషన్ ఉత్పత్తుల సేల్స్

కొత్త బట్టలు, చెప్పులు, ఇతర ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లు కూడా జోరుగా సాగాయి. మొత్తం అమ్మకాల్లో.. ఫ్యాషన్ విభాగం 15 నుంచి 18 శాతం వాటాను పొందినట్లు అంచనా. ఈ విభాగం ద్వారా.. సుమారు రూ.3,630 కోట్ల నుంచి రూ.4,350 కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు నివేదిక పేర్కొంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో అందుబాటులో ఉండే ఫ్యాషన్ దుస్తులకు చిన్న పట్టణాల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది.

### చిన్న పట్టణాల్లోనూ కూడా..

గతంలో ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువగా మెట్రో నగరాలకే పరిమితమై ఉండేది. కానీ ఇప్పుడు టైర్-2 నగరాలు, చిన్న పట్టణాల్లోనూ ఈ-కామర్స్ వినియోగం పెరుగుతోంది. ఇంటి వద్దకే వస్తువులు డెలివరీ కావడం, ధరలను పోల్చి చూసుకునే అవకాశం ఉండటం, ఆన్‌లైన్ ఆఫర్లు అందుబాటులో ఉండటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

## వెండి భారీ పతనం.. అసలు కారణం ఇదే!




సాధారణంగా బంగారం, వెండి అంటే చాలామందికి ఇష్టం. కొందరు ఆభరణాల కోసం కొనుగోలు చేస్తే.. మరికొందరు భవిష్యత్తులో మంచి లాభాలు వస్తాయనే ఆశతో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా బంగారంతో పోలిస్తే వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. దీంతో వెండిలో పెట్టుబడి పెట్టినవారు ఆందోళన చెందుతున్నారు. గతంలో మంచి రాబడులు ఇచ్చిన వెండి ఇప్పుడు ఎందుకు తగ్గుతోంది? అసలు ధరల పతనానికి కారణాలేంటి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### అందుకే వెండికి డిమాండ్

వెండిని మనం సాధారణంగా ఆభరణాలు, పూజా సామగ్రి, పట్టీలు, మెట్టెలు, దేవుడి విగ్రహాలు, గ్లాసులు వంటి వస్తువుల తయారీలో ఉపయోగిస్తుంటాం. అయితే.. వెండికి డిమాండ్ పెరగడానికి ఇవే ప్రధాన కారణాలు కావు. పారిశ్రామిక రంగంలో కూడా వెండిని విస్తృతంగా వినియోగించడంతో వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ విద్యుత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ చిప్‌లు, డేటా సెంటర్లు వంటి రంగాల్లో వెండి కీలక పాత్ర పోషిస్తుంది. వెండికి విద్యుత్‌ను సమర్థవంతంగా ప్రసారం చేసే లక్షణం ఉండటంతో అనేక ఎలక్ట్రానిక్ పరికరాల్లో దీన్ని ఉపయోగిస్తారు. అందువల్ల పారిశ్రామిక రంగంలో డిమాండ్ పెరిగినా, తగ్గినా వెండి ధరలపై ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్లలో జరిగే మార్పులు కూడా వెండి ధరలను ప్రభావితం చేస్తాయి.

### బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం

ఇటీవల బంగారం, వెండి ధరల మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర సుమారు 3 శాతం తగ్గగా, వెండి ధర ఏకంగా 16 శాతం పడిపోయింది. గత ఆరు నెలల్లో వెండి 20.14 శాతం, గత నెలలో 8.14 శాతం తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. పరిశ్రమల్లో వెండి వినియోగం తగ్గితే.. భవిష్యత్తులో వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంటుందని పెట్టుబడిదారుల్లో ఆందోళన కలుగుతోంది. అమెరికా డాలర్ బలపడటం కూడా వెండి ధరలను ప్రభావితం చేయవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి సాధారణంగా డాలర్లలో ట్రేడవుతుంది. డాలర్ బలపడినప్పుడు ఇతర కరెన్సీలు ఉపయోగించే కొనుగోలుదారులకు వెండి ఖరీదుగా మారే అవకాశం ఉంటుంది. దీంతో డిమాండ్‌పై ప్రభావం పడవచ్చు.

### ఈ రోజు వెండి ధరలు

వెండి రేటు గత వారం రోజులుగా స్థిరంగా ఉంది. దీంతో కేజీ సిల్వర్ ధర హైదరాబాద్, విజయవాడలలో రూ.2.45 లక్షల వద్ద ఉంది. ఢిల్లీలో కేజీ వెండి రేటు రూ.2.40 లక్షల వద్ద ఉంది.

## గ్రీన్ కార్డు ప్రోగ్రామ్ సస్పెన్షన్‌పై స్పందించిన ఇన్ఫోసిస్




ఇంటర్నెట్ డెస్క్: అర్హులైన విదేశీ కార్మికులకు గ్రీన్‌కార్డు కోసం కంపెనీలు స్పాన్సర్ చేయడానికి వీలు కల్పించే పర్మ్ కార్యక్రమం నుంచి అమెరికా తమను సస్పెండ్ చేయడంపై ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్పందించింది. ఈ నిర్ణయం తమ కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం చూపదని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది. 'ట్రంప్ సర్కారు పర్మ్ ప్రోగ్రాం నుంచి ఇన్ఫోసిస్‌ను సస్పెండ్ చేసింది. ఇది కంపెనీ కార్యకలాపాలపై పెద్దగా ప్రభావం చూపదని భావిస్తున్నాం. అమెరికాలో సాంకేతికతకు, ఆవిష్కరణలకు, స్థానిక ఉద్యోగాల నియామకాలకే కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అమెరికాలో వర్తించే నిబంధనలకు, చట్టాలన్నింటికీ కట్టుబడి ఉన్నాం" అని ఇన్ఫోసిస్ తెలిపింది. హెచ్-1బీ వీసా ఉద్యోగులకు గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కంపెనీలను అనుమతించే పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్) నుంచి మైక్రోసాఫ్ట్, టాటా, ఇన్ఫోసిస్, విప్రో సహా మొత్తం 8 దిగ్గజ ఐటీ కంపెనీలను అమెరికా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, గత కొన్నేళ్లుగా భారత ఐటీ కంపెనీల గ్రీన్ కార్డు దరఖాస్తులను గణనీయంగా తగ్గించినట్లు టెక్ వర్గాలు చెబుతున్నాయి. యూఎస్ ఆర్థిక సంవత్సరం-26లో టీసీఎస్ కేవలం 2 పర్మ్ దరఖాస్తులు మాత్రమే సమర్పించడం గమనార్హం.

# మూడో టీ20లో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ

## సిరీస్‌లో 2-1 ఆధిక్యం

**మూడో టీ20లో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం**

**14 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 2-1 ఆధిక్యం**

**విరుచుకుపడ్డ అభిషేక్ శర్మ (69), ఇషాన్ కిషన్ (37)**

**మూడు వికెట్లతో రాణించిన అర్ష్‌దీప్ సింగ్**




ఈ నెల 14న హైదరాబాద్‌లో ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటర్లు, ఆ తర్వాత బౌలర్లు సమష్టిగా రాణించడంతో భారత్ గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 223 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 69; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 37) తోడవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తిలక్ వర్మ (28), నితీశ్ కుమార్ రెడ్డి (21), అక్షర్ పటేల్ (20) కూడా కీలక పరుగులు జోడించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్, షమార్ స్ప్రింగర్, షమార్ జోసెఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. 224 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్ (5)ను అర్ష్‌దీప్ సింగ్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. అయితే, షిమ్రాన్ హెట్మేయర్ (43), కమిల్ పూరన్ (42) దూకుడుగా ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో విండీస్ లక్ష్యానికి దూరమైంది. చివర్లో షమార్ స్ప్రింగర్ (11 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా, నమన్ ధీర్ 2 వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఒక జట్టు లక్ష్యాన్ని కాపాడుకోవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌కు మంచు ప్రభావం పెద్దగా లేకపోవడం భారత బౌలర్లకు కలిసొచ్చింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఆ 'నలుగురు కలిసి' 600 వికెట్లు.. ఆసీస్ బౌలర్ల సరికొత్త చరిత్ర!



ఆస్ట్రేలియా ప్రఖ్యాత బౌలింగ్ చతుష్టయం టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. పేసర్లు పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయన్‌లతో కూడిన ఈ బృందం.. కలిసి ఆడిన టెస్టుల్లో 600 వికెట్లు పడగొట్టిన తొలి బౌలింగ్ బృందంగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికాతో డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ టెస్టు ప్రారంభానికి ముందు ఈ నలుగురు బౌలర్లు కలిసి 37 టెస్టుల్లో 599 వికెట్లు తీశారు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టడం ద్వారా తమ 38వ టెస్టులో 600 వికెట్ల మైలురాయిని దాటారు. ఈ 38 మ్యాచుల్లో కమ్మిన్స్ అత్యధికంగా 160 వికెట్లు పడగొట్టగా, స్టార్క్ 155, హేజిల్‌వుడ్ 152, లైయన్ 140 వికెట్లతో తమ వంతు పాత్ర పోషించారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే బృందంగా ఆడుతూ 600 వికెట్ల మైలురాయిని దాటిన తొలి బౌలింగ్ చతుష్టయం ఇదే కావడం విశేషం. వీరి తర్వాత రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్‌కు చెందిన జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్, బెన్ స్టోక్స్, మొయిన్ అలీల చతుష్టయం 34 టెస్టుల్లో కలిసి 433 వికెట్లు మాత్రమే తీసింది. దీన్నిబట్టి ఆసీస్ బౌలర్ల ఆధిపత్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు మాట్ రెన్షా సెంచరీతో 390 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను ఈ నలుగురు బౌలర్లు కట్టడి చేశారు. కమ్మిన్స్ మూడు వికెట్లు తీయగా, హేజిల్‌వుడ్, లైయన్ చెరో రెండు వికెట్లు, స్టార్క్ ఒక వికెట్ పడగొట్టారు. దీంతో దక్షిణాఫ్రికా 197 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

స్పోర్ట్స్

## మరోసారి చెలరేగిన ఫర్హాన్, సదాకత్.. పాక్ ఘన విజయం




స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను పాక్ మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచిన ఆతిథ్య జట్టు.. ఇవాళ జరిగిన రెండో మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో చెలరేగిన పాక్ ఆటగాళ్లు సాహిబ్‌జాదా ఫర్హాన్, మాజ్ సదాకత్ రెండో మ్యాచ్‌లోనూ విజృంభించారు. తొలి మ్యాచ్‌లో తృటిలో సెంచరీ మిస్ (89) చేసుకున్న ఫర్హాన్ రెండో టీ20లోనూ భారీ అర్ధ సెంచరీ సాధించాడు. తొలి మ్యాచ్‌లో మెరుపు అర్ధ సెంచరీ (50) చేసిన మాజ్ సదాకత్ రెండో టీ20లో నాలుగు పరుగుల తేడాతో (96) సెంచరీని చేజార్చుకున్నాడు. ఫర్హాన్, సదాకత్ చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో ఫకర్ జమాన్ (22), హసన్ నవాజ్ (19 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. లంక బౌలర్లలో తీక్షణ, ఎషాన్ మలింగ, షనక తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక చేతులెత్తేసింది. 74 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లలో ఇమ్రాన్ రంధవ (4-0-11-3) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సల్మాన్ మిర్జా 2, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని నామమాత్రపు చివరి టీ20 అక్టోబర్ 13న జరగనుంది.

# రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!



యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం  ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ'  మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్'  అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. అలాగే తనే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తున్న 'హతః' అనే హారర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి వైవిధ్యమైన కథలతో కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ కొత్త ప్రయోగాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# కామ్రేడ్ కల్యాణ్ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్..!




శ్రీ విష్ణు హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ చిత్రంలో మహిమ నంబియార్ హీరోయిన్ నటించింది. ఈ సినిమాకు జానకీరామ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మొదటి రోజు పాజిటివ్ టాక్ రాకపోయినప్పటికీ.. వసూళ్లపరంగా రాణించింది. మొదటిరోజు రూ.4.5 కోట్ల గ్రాస్ కలెక్షన్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే రెండో రోజు ఈ చిత్రం వసూళ్లపరంగా దూసుకెళ్లింది. ఫస్ట్ డే కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే రాబట్టిన ఈ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్ సాధించింది. శనివారం ఒక్కరోజే రూ.8 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. రెండో రోజుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్.

కామ్రేడ్ కల్యాణ్ కథేంటంటే..

'కామ్రేడ్ కళ్యాణ్' విషయానికొస్తే 90వ దశకంలోని ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం. ఓ మాదిరిగా చదువుకున్న తాడికొండ కళ్యాణ్ (శ్రీవిష్ణు).. ఊరిలో ఓ థియేటర్‌ని లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు. అప్పుడే అక్కడి అడవుల్లో నక్సలైట్ దళాల ఏరివేత కోసమని ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారి జార్జ్‌కుట్టి (షైన్ టామ్ చాకో) వస్తాడు. మాస్టార్ (సాయిచంద్) దళానికీ, జార్జ్‌కుట్టికి మధ్య యుద్ధం కొనసాగుతుండగానే, ఆ ఊరిలోకి ఒరియా అమ్మాయి సితారదేవి (మహిమా నంబియార్) తన తల్లిదండ్రులతో కలిసి వస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తల్లి సరస్వతమ్మ (రాధికా శరత్‌కుమార్)ని కాపాడిన సితారని చూసి తొలి చూపులోనే కళ్యాణ్ ప్రేమలో పడతాడు. ఆమెతో కలిసి జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు. సితార కోసం చేసిన కొన్ని పనుల వల్ల థియేటర్‌ని నడిపే కళ్యాణ్.. కామ్రేడ్ కళ్యాణ్ అవుతాడు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోతాడు. అడవిలోని అన్నలకు, కళ్యాణ్‌కు సంబంధమేంటి?  తన ప్రేయసి సితార కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించాడా? సితార కుటుంబం కష్టాల్లో కూరుకుపోవడానికి కారణమేమిటి? అనేది మిగతా స్టోరీ.

# రవితేజ కొత్త సినిమా టైటిల్ ఖరారు.. 'తులాభారం'తో వస్తున్న మాస్ మహారాజా!




మాస్ మహారాజా రవితేజ, విభిన్న చిత్రాల దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో రాబోతున్న కొత్త సినిమా టైటిల్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'తులాభారం' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఒక ప్రత్యేకమైన టైటిల్ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఈ వినూత్న ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతోంది. వివేక్ ఆత్రేయ తనదైన శైలిలో కథను సిద్ధం చేయగా, రాక్‌స్టార్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ మార్క్ ఎనర్జీ, వివేక్ ఆత్రేయ సృష్టించే బలమైన పాత్రలు కలిసి ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసిన 'తులాభారం' టైటిల్ డాక్యుమెంటరీ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. ఇందులో చిత్ర నిర్మాణం, నేపథ్యానికి సంబంధించిన కొన్ని విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియాంక మోహన్, అనశ్వర రాజన్ కథానాయికలుగా నటిస్తుండగా, జేడీ చక్రవర్తి, తరుణ్ భాస్కర్ కీలక పాత్రలు పోషించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని చిత్ర బృందం పేర్కొంది.

# ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' షూటింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. నవంబర్ నుంచి కొత్త షెడ్యూల్ షురూ!



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ అయిన 'డ్రాగన్' మూవీ కోసం యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ నుంచి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న తారక్ త్వరలోనే మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ చిత్రం కోసం ఒక భారీ సెట్‌ను ఇప్పటికే నిర్మించారు. నవంబర్ మొదటి వారం నుంచి ఈ సెట్‌లో 'డ్రాగన్' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు చిత్రంలోని ఇతర ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రశాంత్ నీల్ సినిమాలలో ఇప్పటివరకు విజువల్స్ అన్నీ ప్రధానంగా డార్క్, బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉండటం తెలిసిందే. అయితే, ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మాత్రం ఒక ప్రత్యేకత ఉండబోతోందని టాక్. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ పూర్తిగా కలర్‌ఫుల్‌గా, సరికొత్త విజువల్ వండర్‌లా సాగుతాయని ప్రచారం జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్ స్టార్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తారక్ కెరీర్‌లో మరో సరికొత్త మైలురాయిగా నిలవబోతున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుకుంటున్నాయి.



# విజయ్ దేవరకొండ రుద్రతాండవం.. రణబాలిలో ఈ సాంగ్ చూశారా..?

తెలుగు సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రణబాలి' ఒకటి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌ను మరింత జోరుగా నిర్వహిస్తున్న మేకర్స్.. తాజాగా రెండో పాట 'కోబలి'ని విడుదల చేశారు.

**రణబాలి నుంచి రెండో పాట**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముందుగా స్పాటిఫైలో విడుదలైన 'కోబలి' పాట లిరికల్ వీడియోను తాజాగా యూట్యూబ్‌లోనూ విడుదల చేశారు. 'కోబలి' పాట పవర్‌ఫుల్‌గా సాగుతూ ఆకట్టుకుంటోంది. అర్థవంతమైన సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమా విడుదలకు ముందు వచ్చిన ఈ రెండో పాటతో 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంది.

printed by SHIVA  D , published by SHIVA D  and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at  door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512